

బుధవారం నుంచి ఏపీలో భారీ వర్షాలు..


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




బీసీగా మారిన ప్రధాని మోదీ.. బీసీ రిజర్వేషన్లకు అడ్డు పడుతున్నారు..


సంపుటి : 03 సంచిక : 247 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 19-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## హెచ్-1బీ ఫీజుల పెంపు

- ట్రంప్ సర్కార్‌ను కోర్టుకు లాగిన చాంబర్ ఆఫ్ కామర్స్
- హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ సర్కార్‌కు ఊహించని షాక్




- కొత్తగా లక్ష డాలర్ల ఫీజు విధించడం చట్టవిరుద్ధమని దావా

2లో

## ఆఫ్ఘన్ ప్రాక్సీ యుద్ధం వెనుక భారత్ ఉంది..

### రెండు దేశాలతోనూ యుద్ధానికి సిద్ధం: పాకిస్థాన్



భారత్, ఆఫ్ఘనిస్థాన్‌తో రెండు వైపుల యుద్ధానికి సిద్ధమన్న పాక్

సరిహద్దుల్లో భారత్ కవ్వింపు చర్యలకు పాల్పడవచ్చని హెచ్చరిక

తమపై ఆఫ్ఘనిస్థాన్ ప్రాక్సీ యుద్ధం చేస్తోందని ఆరోపణ

తాలిబన్ల నిర్ణయాల వెనుక ఢిల్లీ స్పాన్సర్‌షిప్ ఉందని వ్యాఖ్య

పాక్-ఆఫ్ఘన్ సరిహద్దు ఘర్షణల నేపథ్యంలో మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలు

2లో

## ముస్లిం ఓట్లపై ఆశలు వదులుకున్న నితీశ్ కుమార్?..

బీహార్ రాజకీయాల్లో కొత్త వ్యూహం!

జేడీయూ టికెట్ల కేటాయింపులో కీలక మార్పు



101 స్థానాల్లో కేవలం నలుగురు ముస్లింలకే అవకాశం

మైనారిటీ ఓట్లు తమకు పడటం లేదనే నిర్ధారణకు వచ్చిన పార్టీ

2లో

# భాజపా నేతలు దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి

## పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి..

బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది




ఖమ్మం: బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఖమ్మంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడు? రెండు వారాల్లో చెప్పండి

- ప్రభుత్వానికి, ఈసీకి తెలంగాణ హైకోర్టు ఆదేశం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో విచారణ
- ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టం చేయాలని ప్రభుత్వానికి, ఈసీకి ఆదేశం
- చర్చించి నిర్ణయం చెప్పేందుకు రెండు వారాల సమయం కోరిన అధికారులు
- బీసీ రిజర్వేషన్ల సమస్య వల్లే నోటిఫికేషన్ నిలిపివేశామని కోర్టుకు తెలిపిన ఈసీ
- తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసిన ఉన్నత న్యాయస్థానం




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో రెండు వారాల్లోగా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను మిగతా..2లో



2లో

## రూ.6,000 కోవిడ్ టెస్టును రూ.12కే తెచ్చారు

### హ్యూవెల్ సంస్థపై కేటీఆర్ ప్రశంసలు

- సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ కొత్త కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోవిడ్ సమయంలో టెస్ట్ ధరను భారీగా తగ్గించిన హ్యూవెల్‌ను అభినందించిన కేటీఆర్



2లో

## పసిడి పరుగు ఆగట్లేదు.. 2026 నాటికి తులం రూ.1.5 లక్షలు!

- గత ధంతేరాస్ నుంచి ఇప్పటికి 63 శాతం పెరిగిన పసిడి ధర
- అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలతో పెరుగుతున్న డిమాండ్
- యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న సంకేతాలు

## మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు

ప్రధాని మోదీపై ఎక్స్‌లో వైఎస్ షర్మిల విమర్శలు

కర్నూలులో మోదీ దీపావళి టపాసు తుస్సుమందన్న షర్మిల

ఏపీకి వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషమంటూ ఎద్దేవా

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని పర్యటన ఒక "తుస్సుమన్న దీపావళి టపాసు"లాంటిదని ఆమె ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం కట్టారని, శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ



రాజకీయాలకు తెరలేపారని ఎక్స్ వేదికగా ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మరోసారి ఘరానా మోసం చేశారంటూ మండిపడ్డారు. శ్రీశైలం క్షేత్ర అభివృద్ధి విషయంలో ప్రధాని మోదీకి మిగతా..2లో

# విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం...

## జీఎస్టీ పోటీల విజేతలతో సీఎం చంద్రబాబు భేటీ

- అభినందించిన సీఎం చంద్రబాబు
- భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనన్న ముఖ్యమంత్రి
- 13 జిల్లాల నుంచి ఎంపికైన 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం
- జీఎస్టీ ప్రయోజనాలపై విద్యార్థుల చక్కటి అవగాహన
- సంస్కరణల ఫలాలు అందడానికి సమయం పడుతుందన్న సీఎం



అమరావతి: భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13



ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? మిగతా..2లో

# భారతదేశ పురోగతికి నదులే రహదారులు

## వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా
- రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు



ఢిల్లీ: భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు మిగతా..2లో



2లో

## బెజవాడ కనకదుర్గమ్మకు రూ.2 కోట్ల ఆభరణాల కానుక

- కనకదుర్గమ్మకు భారీ విలువైన కానుకను సమర్పించిన కీర్తిలాల్ జ్యూయలరీ నిర్వాహకులు
- వజ్రాలతో కూడిన బంగారు ఆభరణాలు చైర్మన్, ఈవోలకు అందజేత

## నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ఎన్నికల బరిలోకి దిగుతాం

### బీహార్ ఎన్డీయేలో విభేదాలు లేవన్న కేంద్రమంత్రి అమిత్ షా

నితీశ్ నాయకత్వంలోనే ఎన్నికలు.. కానీ సీఎం అభ్యర్థిపై మెలిక పెట్టిన అమిత్ షా!

ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామని వెల్లడి



ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో, ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే కూటమి పోటీ చేస్తుందని స్పష్టం చేసిన ఆయన, మిగతా..2లో

అఖండ భూమి

ఆదివారం 19-10-2025

## హెచ్-1బీ ఫీజుల పెంపు

### ట్రంప్ సర్కార్‌ను కోర్టుకు లాగిన చాంబర్ ఆఫ్ కామర్స్

ఢిల్లీ: వలస విధానాలపై దూకుడుగా వ్యవహరించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక సంచలన నిర్ణయానికి ఆయన సొంత దేశంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులపై ఏకంగా లక్ష డాలర్ల (సుమారు రూ.88 లక్షలు) ఫీజు విధించాలన్న ఆయన ప్రతిపాదనను సవాలు చేస్తూ, దేశంలోని ప్రముఖ వాణిజ్య సంస్థ 'యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్' న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ మేరకు కొలంబియా జిల్లా కోర్టులో గురువారం దావా దాఖలు చేసింది. ట్రంప్ సర్కార్ నిర్ణయం అమెరికా ఆవిష్కరణలను, పోటీతత్వాన్ని దెబ్బతీసేలా ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని తన పిటిషన్‌లో పేర్కొంది. సెప్టెంబర్ 19న ట్రంప్ జారీ చేసిన ఈ ప్రకటన ఇమ్మిగ్రేషన్, జాతీయత చట్టాన్ని ఉల్లంఘిస్తోందని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆరోపించింది. వీసాలపై కాంగ్రెస్‌కు ఉన్న అధికారాన్ని అధ్యక్షుడు అతిక్రమించారని స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యంలో హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలతో పాటు వాటి కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చింది. ఈ నిర్ణయంపై చాంబర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ మాట్లాడుతూ, "ఈ భారీ ఫీజు వల్ల స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలు విదేశీ నిపుణులను నియమించుకోవడం దాదాపు అసాధ్యంగా మారుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షుడికి విస్తృత అధికారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ చేసిన చట్టాలను ఆయన ఉల్లంఘించలేరని చాంబర్ తన వాదన వినిపించింది. హెచ్-1బీ వీసా హోల్డర్లు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తున్నారని, వారు కొత్త ఉద్యోగాలు సృష్టించడంతో పాటు అమెరికన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఆవిష్కరణలకు కారణమవుతున్నారని తెలిపింది. ట్రంప్ తాజా నిర్ణయం ఈ ప్రగతిని తారుమారు చేస్తుందని హెచ్చరించింది. ఈ నిబంధన వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయ నిపుణులే. ఇటీవలి కాలంలో జారీ అయిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 71 శాతం భారతీయులవే కావడం గమనార్హం. ఒకవైపు అమెరికా ఇలాంటి కఠిన నిబంధనలు విధిస్తుండగా, మరోవైపు చైనా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు 'కే-వీసా' పేరుతో కొత్త వర్క్ పర్మిట్‌ను ప్రకటించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## ముస్లిం ఓట్లపై ఆశలు వదులుకున్న నితీశ్ కుమార్?..

బీహార్: బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) సంచలన నిర్ణయం తీసుకుంది. దశాబ్దాలుగా తన సెక్యులర్ ఇమేజ్‌ను కాపాడుకుంటూ వస్తున్న ఆ పార్టీ, ఈసారి మైనారిటీ అభ్యర్థుల విషయంలో అనూహ్య వైఖరి ప్రదర్శించింది. ముస్లిం ఓటర్లు తమకు అనుకూలంగా లేరనే భావనతో, వారికి కేటాయించే టికెట్ల సంఖ్యలో భారీగా కోత విధించింది. తాజాగా 101 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న జేడీయూ, కేవలం నలుగురు ముస్లిం అభ్యర్థులకే టికెట్లు కేటాయించింది. 2020 ఎన్నికల్లో 11 మంది ముస్లింలకు అవకాశం ఇవ్వగా, వారిలో ఒక్కరు కూడా గెలవకపోవడం గమనార్హం. అదే సమయంలో, అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఎంఐఎం పార్టీ ఐదు స్థానాల్లో విజయం సాధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో జేడీయూ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తులో ఉన్నంత కాలం ముస్లిం మైనారిటీలు తమకు ఓటు వేయరనే నిర్ధారణకు జేడీయూ వచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2015లో ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసినప్పుడు ఏడుగురు ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా, ఐదుగురు విజయం సాధించారు. కానీ, బీజేపీతో కలిసినప్పుడు మాత్రం ఆ ఓటు బ్యాంకు దూరమవుతోందని పార్టీ భావిస్తోంది. ఇటీవల పార్టీ నేతల వ్యాఖ్యలు కూడా ఈ మార్పును బలపరుస్తున్నాయి. "ముస్లింలు ఎప్పుడూ నితీశ్ కుమార్‌కు ఓటు వేయలేదు" అని పార్టీ సీనియర్ నేత లలన్ సింగ్ గతంలో వ్యాఖ్యానించారు. అలాగే, "ముస్లింలు, యాదవుల వ్యక్తిగత పనులు చేయను" అని మరో ఎంపీ దేవేశ్ చంద్ర ఠాకూర్ అనడం వివాదాస్పదమైంది. ఈ వ్యాఖ్యలు పార్టీలోని అసంతృప్తిని సూచిస్తున్నాయి. వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లుకు జేడీయూ మద్దతు ఇవ్వడం కూడా మైనారిటీల విషయంలో పార్టీ తన వైఖరిని మార్చుకుందనడానికి నిదర్శనమని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా ఓట్లు రాని పక్షంలో, వారిని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలకు స్వస్తి పలకడమే మేలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఆఫ్ఘన్ ప్రాక్సీ యుద్ధం వెనుక భారత్ ఉంది..

### రెండు దేశాలతోనూ యుద్ధానికి సిద్ధం: పాకిస్థాన్

ఢిల్లీ: భారత్‌తో పాటు ఆఫ్ఘనిస్థాన్‌తో కూడా ఒకేసారి యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెంచేందుకు భారత్ ప్రయత్నించే అవకాశం ఉందని, తాము ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వ్యూహాలు సిద్ధం చేశామని ఆయన స్పష్టం చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు వివాదాలు ముదురుతున్న నేపథ్యంలో భారత్‌ను కూడా ఈ వివాదంలోకి లాగుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఓ స్థానిక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ... సరిహద్దుల్లో భారత్ కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశాన్ని కొట్టిపారేయలేమని అన్నారు. "రెండు వైపుల నుంచి యుద్ధం వస్తే ఎలా ఎదుర్కొంటారు అన్న అంశంపై ప్రధానమంత్రితో ఏమైనా సమావేశాలు జరిపారా?" అని యాంకర్ అడగగా, "అవును, మా వ్యూహాలు మాకున్నాయి. వాటిని బహిరంగంగా చర్చించలేను. కానీ, ఎలాంటి పరిస్థితులకైనా మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన బదులిచ్చారు. కొన్ని రోజుల క్రితం కూడా ఖవాజా ఆసిఫ్ ఇలాంటి ఆరోపణలే చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తమపై భారత్ తరఫున "ప్రాక్సీ యుద్ధం" చేస్తోందని ఆయన ఆరోపించారు. "ప్రస్తుతం ఢిల్లీ కోసం కాబూల్ ప్రాక్సీ (పరోక్ష) యుద్ధం చేస్తోంది. తాలిబన్ల నిర్ణయాల వెనుక ఢిల్లీ స్పాన్సర్‌షిప్ ఉంది" అని ఆయన అన్నారు. పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో గత వారం రోజులుగా తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ ఘర్షణల్లో ఇరువైపులా సైనికులు, పౌరులు డజన్ల సంఖ్యలో మరణించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇరు దేశాలు 48 గంటల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయి. తమ దేశానికి చెందిన తెహ్రీక్-ఏ-తాలిబన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తుండగా, కాబూల్ ఈ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ ఉద్రిక్తతల నడుమ పాక్ మంత్రి భారత్‌పై వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### రూ.6,000 కోవిడ్ టెస్టును రూ.12కే తెచ్చారు

## హ్యూవెల్ సంస్థపై కేటీఆర్ ప్రశంసలు

హైదరాబాద్: సామాన్యుడికి ఉపయోగపడని సాంకేతికత, పరిశోధనల వల్ల ప్రయోజనం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో రూ.6,000 ఖర్చయ్యే ఆర్టీపీసీఆర్ టెస్టును కేవలం రూ.12కే అందుబాటులోకి తెచ్చిన హ్యూవెల్ సంస్థ కృషి అద్భుతమని ఆయన కొనియాడారు. తెలంగాణలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో వినియోగించే వైద్య పరికరాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ పరిస్థితిని మార్చి, మన దేశంలోనే తక్కువ ధరకు నాణ్యమైన పరికరాలను ఉత్పత్తి చేయాలనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ గారి హయాంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశాం" అని తెలిపారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, వైద్య ఖర్చులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ఒకప్పుడు రాళ్లు, క్రషర్లతో నిండిన సుల్తాన్‌పూర్ ప్రాంతం నేడు వేలాది మందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక కేంద్రంగా మారడం ఎంతో సంతోషాన్నిస్తోందని కేటీఆర్ అన్నారు. కోవిడ్ కష్టకాలంలో టెస్టింగ్ కిట్లకు తీవ్రమైన కొరత, అధిక డిమాండ్ ఉండేదని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పోర్టబుల్ ఆర్టీపీసీఆర్ కిట్ల వంటి ఆవిష్కరణలతో ప్రజలకు మేలు చేసిన హ్యూవెల్ యాజమాన్యం, శిశిర్, రచన బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "సామాన్యుడికి ఫలాలు అందించని పరిశోధన వ్యర్థమని కేసీఆర్ గారు మాకు ఎప్పుడూ చెబుతుంటారు. ఆ మాటలను నిజం చేస్తూ హ్యూవెల్ పనిచేస్తోంది" అని అన్నారు. సంస్థ పదవ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, "ఇంకో రెండేళ్లలో మేం అధికారంలోకి వస్తాం. వచ్చిన తర్వాత పరిశ్రమలకు మరింత అండగా నిలుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పసిడి పరుగు ఆగట్లేదు.. 2026 నాటికి తులం రూ.1.5 లక్షలు!

ఢిల్లీ: బంగారం ధర రానున్న రోజుల్లో మరింత పెరిగి సామాన్యులకు షాక్ ఇచ్చేలా ఉంది. 2026 నాటికి 10 గ్రాముల పసిడి ధర రూ.1.5 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ వెంచురా సెక్యూరిటీస్ ఓ నివేదికలో సంచలన అంచనా వేసింది. శుక్రవారం విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిస్థితులు పసిడికి భారీగా కలిసొస్తున్నాయి. గత ఏడాది ధంతేరాస్ (2024) నుంచి ఈ ధంతేరాస్ (2025) నాటికి బంగారం ధరలు ఇప్పటికే ఆకాశాన్నంటాయి. రూపాయి పరంగా చూస్తే సుమారు 63 శాతం, డాలర్లలో అయితే 53 శాతం రాబడిని ఇచ్చింది. గతేడాది ధంతేరాస్ నాడు రూ.78,840గా ఉన్న తులం బంగారం ధర, ప్రస్తుతం రూ.1,28,200కు చేరడం గమనార్హం. ఇదే జోరు కొనసాగితే, 2026 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 5000 డాలర్లకు, దేశీయంగా తులం రూ.1,50,000కు చేరుతుందని నివేదిక స్పష్టం చేసింది. బంగారం ధరల పెరుగుదలకు అనేక అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని సంకేతాలివ్వడం, కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేయడం, ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడుల ప్రవాహం పెరగడం వంటివి పసిడికి డిమాండ్ పెంచుతున్నాయి. వెంచురా సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ ఎన్.ఎస్. రామస్వామి మాట్లాడుతూ, "అమెరికాలో ప్రభుత్వం షట్‌డౌన్‌లో ఉన్నందున ఆర్థిక గణాంకాలు ఆలస్యమవుతున్నాయి. ఈ క్రమంలో, యూఎస్ కార్మిక మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూలతల దృష్ట్యా ఫెడ్ ఛైర్మన్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గించే అవకాశముందని సంకేతాలిచ్చారు" అని తెలిపారు. మరోవైపు, అమెరికా జాతీయ రుణం 37 ట్రిలియన్ డాలర్లకు చేరడం కూడా ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచుతోందని ఆయన వివరించారు. ఇక చైనా-అమెరికా మధ్య ముదురుతున్న వాణిజ్య యుద్ధం కూడా బంగారం ధరకు రెక్కలు తొడుగుతోంది. అరుదైన భూలోహాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించగా, చైనా దిగుమతులపై అమెరికా అదనంగా 100 శాతం సుంకం విధించింది. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా, గత ఎనిమిది వారాలుగా బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ధర తగ్గినా కూడా ఇన్వెస్టర్లు దూకుడుగా కొనుగోళ్లు జరుపుతున్నారని నివేదిక పేర్కొంది.

### స్థానిక ఎన్నికలు ఎప్పుడు?

## రెండు వారాల్లో చెప్పండి

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం ఇటీవల నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు కూడా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని చెప్పింది కదా అని హైకోర్టు గుర్తు చేసింది. దీనిపై ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది స్పందిస్తూ, సుప్రీంకోర్టు కేవలం మౌఖికంగా మాత్రమే చెప్పిందని, లిఖితపూర్వక ఆదేశాల్లో ఆ ప్రస్తావన లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చామని, అది చెల్లకపోవడంతోనే నిలిపివేశామని వివరించారు. రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వంతో చర్చించి, స్పష్టత వచ్చిన తర్వాతే కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయగలమని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం కొంత సమయం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫు న్యాయవాదులు రెండు వారాల సమయం కోరడంతో, హైకోర్టు అంగీకరిస్తూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆ లోగా ఎన్నికల తేదీలపై ఒక స్పష్టమైన నిర్ణయంతో రావాలని నిర్దేశించింది.

### బెజవాడ కనకదుర్గమ్మకు రూ.2 కోట్ల ఆభరణాల కానుక

బెజవాడ : బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి కీర్తిలాల్ జ్యూయలరీ నిర్వాహకులు రూ. 2 కోట్ల విలువైన ఆభరణాలను కానుకగా సమర్పించారు. వారు నిన్న రాత్రి వజ్రాలతో కూడిన బంగారు ఆభరణాలను అమ్మవారికి అర్పించారు. సూర్య చంద్రుల ఆభరణాలు, ముక్కుపుడక, బులాకీ, బొట్టు, సూత్రాలు, గొలుసు, కంఠాభరణాలు వంటి పలు రకాల నూతన ఆభరణాలను ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో శీనానాయక్‌లకు అందజేశారు. మొత్తం 531 గ్రాముల బంగారం, వజ్రాలతో ఈ ఆభరణాలను తయారు చేసినట్లు జ్యూయలరీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ అర్ధాంగి లక్ష్మీ రవి, మాజీ ఎంపీలు గోకరాజు గంగరాజు, కనుమూరి బాపిరాజు, కీర్తిలాల్ జ్యూయలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన భక్తులు ఈ సందర్భంగా ఆభరణాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

## నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ఎన్నికల బరిలోకి దిగుతాం

మొదటి పేజి తరువాయి



ఎన్నికల తర్వాతే ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని చెప్పి రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించారు. బీహార్‌లోని అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై విభేదాలు తలెత్తాయని, పార్టీల మధ్య మనస్పర్థలు వచ్చాయని మీడియాలో వస్తున్న వార్తలపై అమిత్ షా స్పందించారు. అవన్నీ నిరాధారమైన కథనాలని, వాటిలో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, అన్ని మిత్రపక్షాలు ఐక్యంగానే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభ్యర్థి గురించి అమిత్ షా మాట్లాడుతూ, "నితీశ్ కుమార్ సీఎం అవుతారా? లేదా? అని నిర్ణయించేది నేను కాదు. ప్రస్తుతానికి ఆయన నాయకత్వంలోనే మేము ఎన్నికలకు వెళుతున్నాం. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బీజేపీ, దాని మిత్రపక్షాలన్నీ కలిసి కూర్చొని తమ నాయకుడిని ఎన్నుకుంటాయి" అని వివరించారు. ఈ వ్యాఖ్యలతో సీఎం అభ్యర్థిపై ఒకరకమైన సస్పెన్స్‌ను కొనసాగించారు. 2020 ఎన్నికల నాటి పరిస్థితులను ఆయన గుర్తుచేశారు. "గత ఎన్నికల్లో జేడీయూ కన్నా బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంది. ఆ సమయంలో నితీశ్ కుమార్ స్వయంగా ప్రధాని మోదీని కలిసి, బీజేపీ నుంచే ముఖ్యమంత్రి ఉండాలని ప్రతిపాదించారు. కానీ, మేము మిత్రపక్షానికి, సీనియారిటీకి ఎప్పుడూ గౌరవం ఇస్తాం. అందుకే నితీశ్‌ను సీఎం చేశాం" అని అమిత్ షా తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి దశ, నవంబర్ 11న రెండో దశ పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి ఘన విజయం సాధిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలు చేశారు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం కట్టారని, శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయాలకు తెరలేపారని ఎక్స్ వేదికగా ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మరోసారి ఘరానా మోసం చేశారంటూ మండిపడ్డారు. శ్రీశైలం క్షేత్ర అభివృద్ధి విషయంలో ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని షర్మిల విమర్శించారు. "మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రూ. 1,657 కోట్లతో పెండింగ్‌లో ఉన్న మాస్టర్ ప్లాన్ మీకు కనిపించలేదా?" అని ఆమె ప్రశ్నించారు. ఉజ్జయిని, వారణాసి కారిడార్ల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ శ్రీశైలం మల్లన్న కారిడార్‌పై ఎందుకు లేదని నిలదీశారు. శ్రీశైలం కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు ఇవ్వడానికి ఎందుకు మనసు రావడం లేదని, ఇది మల్లన్నకు చేస్తున్న ద్రోహం కాదా? అని అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై కూడా షర్మిల పలు ప్రశ్నలు లేవనెత్తారు. 11 ఏళ్ల క్రితం తిరుపతిలో చెప్పిన పాత పిట్టకథనే ప్రధాని మళ్లీ చెప్పారని విమర్శించారు. ఢిల్లీకి, రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారని, కానీ అరకొర అప్పులు ఇస్తే అమరావతి ఢిల్లీతో ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. కేవలం అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందా? అని నిలదీశారు. రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుందని, ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయని ఆమె అన్నారు.

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

మొదటి పేజి తరువాయి

పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం...

మొదటి పేజి తరువాయి

కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ అంశాలపై విద్యార్థుల అవగాహన ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ డబుల్ డెక్కర్ వంతెనలకు బ్రేక్..

## మెట్రో రైల్ అభ్యంతరం!

హైదరాబాద్: నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడంతో పాటు, నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రతిపాదించిన డబుల్ డెక్కర్ వంతెనల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది. ఒకే పిల్లర్‌పై వాహనాల కోసం ఫ్లైఓవర్, దానిపైన మెట్రో రైల్ కారిడార్ నిర్మించాలన్న ఆలోచనను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ తరహా నిర్మాణాలు ఆచరణలో ప్రయోజనకరంగా ఉండవని, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవని స్పష్టం చేస్తోంది. భూసేకరణ వ్యయం, ప్రాజెక్టుల ఆలస్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం మెట్రో కారిడార్లు ఉన్న మార్గాల్లో డబుల్ డెక్కర్ వంతెనల నిర్మాణాన్ని పరిశీలించాలని ఆదేశించింది. దీనిలో భాగంగా విప్రో జంక్షన్, మందమల్లమ్మ చౌరస్తా - టీకేఆర్ కాలేజీ మార్గంలో ఈ తరహా నిర్మాణాలు చేపట్టాలని జీహెచ్ఎంసీ భావించింది. అయితే, ఈ ప్రతిపాదనలను హెచ్ఎంఆర్ఎల్ తిరస్కరించింది. నాగ్‌పూర్, జైపూర్ వంటి నగరాల్లో ఇలాంటి వంతెనల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెట్రో అధికారులు తమ సమావేశాల్లో పేర్కొన్నట్లు సమాచారం. డబుల్ డెక్కర్ నిర్మాణాల్లో మెట్రో స్టేషన్లు చాలా ఎత్తులో నిర్మించాల్సి వస్తుందని, అంత ఎత్తుకు ప్రయాణికులు రాకపోకలు సాగించడం కష్టమవుతుందని హెచ్ఎంఆర్ఎల్ వివరిస్తోంది. అంతేకాకుండా, నిర్వహణ ఖర్చులు కూడా పెరుగుతాయని చెబుతోంది. ఈ కారణాల రీత్యా డబుల్ డెక్కర్ మోడల్ ఆచరణ సాధ్యం కాదని తేల్చిచెప్పింది. హెచ్ఎంఆర్ఎల్ నిర్ణయంతో ఇకపై ఫ్లైఓవర్లు, మెట్రో కారిడార్లను వేర్వేరుగానే నిర్మించనున్నారు. దీనివల్ల రహదారులను 150 నుంచి 200 అడుగుల వరకు విస్తరించాల్సి ఉంటుంది. నగరంలో ప్రాజెక్టుల వ్యయంలో దాదాపు 40-50 శాతం భూసేకరణకే సరిపోతున్న తరుణంలో, ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై మరింత భారం పడనుంది. ఖర్చును, సమయాన్ని ఆదా చేస్తుందనుకున్న డబుల్ డెక్కర్ వంతెనల ప్రణాళిక ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లే కనిపిస్తోంది.

### వడ్డెర్లకు చేయూతనిచ్చేలా

## కీలక నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజి, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు.

### ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి

ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని... ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు.

### ప్రజల్లోకి కవిత... అక్టోబర్ 25 నుంచి

## రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'

హైదరాబాద్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు. ఈ యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేమపతి హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా ముఖ్య నాయకులతో వీరు సమీక్ష నిర్వహించారు. సామాజిక తెలంగాణ సాధన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో కవిత ప్రజల ముందుకు వెళ్లనున్నారని నాయకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ... నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్యతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు ముస్తఫా, రామకోటి, రాము యాదవ్, నవీన్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి

### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులపై కర్ణాటక సీఎం

కర్ణాటక: కర్ణాటకలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోలేకపోతే తానేమీ చేయలేనని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేపై ఆ దంపతులకు కొన్ని అపోహలున్నాయని, ఇది వెనుకబడిన వర్గాల సర్వే అనే అభిప్రాయంతో వారు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. కర్ణాటకలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు తిరస్కరిస్తూ, తమది వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబం కాదని, ఈ సమీక్షలో పాల్గొనడం వల్ల కమిషన్‌కు లేదా ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. దీనిపై సిద్ధరామయ్య స్పందించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు భావిస్తున్నట్లుగా ఇది వెనుకబడిన తరగతుల సర్వే కాదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఇది ఏడు కోట్ల జనాభా సర్వే అని ఇప్పటికి ఇరవై సార్లు చెప్పామని అన్నారు. వారు ఏది కావాలంటే అది రాసుకోనివ్వండని, ఈ సర్వే దేని గురించో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోకుంటే తానేం చేయగలనని ఆయన ప్రశ్నించారు.

## బుధవారం నుంచి ఏపీలో భారీ వర్షాలు..

ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

### బీసీగా మారిన ప్రధాని మోదీ.. బీసీ రిజర్వేషన్లకు అడ్డు పడుతున్నారు..

కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు.

# ముమ్మాటికి రిజర్వేషన్లను అమలు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వమే






**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**ప్రభుత్వ విప్ బీర్ల డిమాండ్**

**యాదగిరిగుట్ట అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేసిన శాసనసభ, శాసనమండలిలలో ఏకగ్రీవ తీర్మానం చేసి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటు ఆమోదం కోసం పంపిస్తే ఆమోదించకుండా తాత్సార్యం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బందులో పాల్గొని అఖిలపక్ష నాయకులతో కలిసి, నరేంద్ర మోడీ నిరంకుశ వైఖరిపై మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేసేందుకు నలభై రెండు శాతం రిజర్వేషన్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, అమలు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. లేకుంటే రాష్ట్రంలోని బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, ఆలేరు మండల అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం...

**రాష్ట్రంలో మొదటిసారిగా 428 యూనిట్ల రక్తాన్ని సేకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్.**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం యొక్క ఉద్దేశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని మరియు పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని,రక్తదానం చేసిన వారందరికీ హెల్మెట్లను అందజేశామని రక్తదానం పైన అవగాహననే కాకుండా,ట్రాఫిక్ నిబంధనలను పైన అవగాహన కల్పించడం జరిగింది.దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో 428 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రక్తాన్ని ఏ పోలీస్ స్టేషన్లో సేకరించడం జరగలేదని ఇదే ప్రథమమని,దీనికి ఎంతగానో సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ కు,పోలీసు సిబ్బందికి,హెల్మెట్లను,అన్నదానానికి సహకరించిన దాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ, ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు శైలేందర్ లు పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం అయిన బీసీ బందు




**ఆలేరు అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని బీసీ సంఘాల జేఏసీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను న్యాయస్థానాలు అడ్డుకోవడానికి నిరసిస్తూ అక్టోబర్ 18న ఇచ్చిన తెలంగాణ బందులో భాగంగా బీసీ జేఏసీ, అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బందు విజయవంతం అయ్యింది. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వం వహించగా, భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి, ఆలేరు పట్టణ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఇతర ప్రాంతాలలో అఖిలపక్ష కమిటీ నాయకులు, బిసి సంఘాల నేతలు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల న్యాయమైన డిమాండ్ నెరవేరేవరకు ఈ ఉద్యమం ఆగదు అని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెమ్ సంజీవరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు. తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ లపై బిజెపి ద్వంద వైఖరిని విడనాడాలి.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు మోకా లడ్డుతున్న బిజెపి.లి**

**బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి.**

**రాజ్యాంగం కల్పించిన 9వ షెడ్యూల్లో చేర్చాలి**

**అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల డిమాండ్**

**సూర్యాపేటలో బంద్ సక్సెస్**




**సూర్యాపేట, అక్టోబర్ 18,(అఖండ బూమి న్యూస్) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో బిజెపి ప్రభుత్వం దొంద వైఖరిని విడనాడాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన తెలంగాణ బందులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బందు విజయవంతం అయింది. అఖిలపక్ష పార్టీల నాయకులు ఉదయం నాలుగు గంటల కు కొత్త బస్టాండ్ లోని ఆర్టీసీ బస్సు డిపో వద్దకు చేరుకొని బస్సులు బయటికి రాకుండా గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో వివిధ వర్తక, వాణిజ్య, వ్యాపార కేంద్రాలతో పాటు పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు, బ్యాంకులను మూసి వేయించారు. దీంతో సూర్యాపేట పట్టణం నిర్మానుషంగా కనిపించింది. పట్టణంలోని ప్రధాన వీధుల్లో మోటార్ సైకిల్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూరాష్ట్ర గవర్నర్ 42 శాతంబిసి బిల్లుకు ఆమోదం తెలపకుండా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆర్డినెన్స్ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్కు బీజేపీ కూడా మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా బీసీ సంఘాలు పోరాడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆరు నెలలు అవుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైనరిజర్వేషన్లుకేటాయించకుండా తీవ్రమైనఅన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగారాజకీయంగాఅనగతొక్కుతున్నారు,తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతాఐక్యంగాఉద్యమించాలనిపిలుపునిచ్చారు,రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులురాకుండా, బీసీలకురిజర్వేషన్లు అమలు కాకుండాకేంద్రప్రభుత్వంఅడ్డుకుంటున్నట్టున్నదని విమర్శించారు.దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు.ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్యపరిష్కారమవుతుందని చెప్పారు.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మా %శీ%దారి డేవిడ్ కుమార్, తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి కుంట్ల ధర్మార్జున్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్ల మల్ల నరసింహ, సిపిఎం జిల్లా నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు ఆకుల లవకుశ, రఫీ, కిషన్ నాయక్, సిపిఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్, సయ్యద్, న్యూ డెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, తెలంగాణ జన సమితి నాయకులు గట్ల రమాశంకర్, నారా బోయిన కిరణ్, మాస్ లైన్ నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నరసన్న, బీసీ సంఘం నాయకులు కోడి లింగయ్య, కంచు కొమ్ముల వెంకట్, మట్టిపల్లి మల్లేష్, కొమ్ము వెంకన్న, దాసరి వెంకన్న యాదవ్, నార బోయిన వెంకట్ యాదవ్, భయ్యా మల్లికార్జున యాదవ్, విద్యార్థి సంఘాల నాయకులు ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన లింగయ్య, అనంతుల మధు, భాష పంగు సునీల్, నిద్ర సంపత్, సిపిఎం జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న, జె నరసింహారావు, వీరబోయిన రవి, చిన్న పంగ నరసయ్య, కంచు గట్ల శ్రీనివాస్, పందిరి సత్యనారాయణరెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి, మద్దెల జ్యోతి, పులుసు సత్యం, చిట్లింకి యాదగిరి, మేరెడ్డి కృష్ణారెడ్డి, ఇట్ట మల్ల స్టాలిన్, షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు, బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణి**

**దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ**



**సూర్యాపేట, అక్టోబర్ 18,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండల కేంద్రం లోని రాంపురంలో ఇటీవల కాలంలో ప్రమాద వశత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ వాళ్ళ ఇల్లు లోపల వస్తువులు, దుస్తులు, మొత్తం కాలి బూడిదై దాదాపు అందదు ఒకటి యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందనీ,ఈ సందర్భంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని, చాలా విచారం వ్యక్తం చేశారు.ఆ రోజు శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య శ్రీరాముల నాగమ్మ కూలిపనులకు వెళ్లిందని, వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పెద్ద పాప శ్రావణి (20),గోపి (18) సంధ్య (14) చిన్న బాబు అశోక్ (10) కాగా చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# బీసీ బందులో పాల్గొన్న గ్రామ





**హైదరాబాద్ అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు ప్రకటించిన తెలంగాణ బంద్ లో భాగంగా హైదరాబాదులోని తెలంగాణభవన్ నుండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ కు మద్దతు తెలుపుతూ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో బంద్ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ లతో కలిసి బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ చిత్తశుద్ధిని ప్రకటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు....

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర ప్రభుత్వమే..!

**జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..**

**బీసీ బందులో పాల్గొన్న సిపిఎం నాయకులు...**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన రాష్ట్రవ్యాప్త బందులో శనివారం సిపిఎం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం జీవోను తీసుకొచ్చి గవర్నర్ కు పంపిన పక్కన పెట్టడం కేంద్ర సర్కారుది పని అని అన్నారు. అదేవిధంగా పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నాకాని అక్కడ చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో మాత్రం బీసీలకు సపోర్ట్ చేస్తూ బందులో పాల్గొనడం శోచనీయమని అన్నారు. బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తూ మోసం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ ప్రకారం ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నా కానీ కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి మళ్లీ ఓసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడుతున్నాడని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎవరికి వర్తిస్తాయో కూడా ఎమ్మెల్యే గారికి తెలవకపోవడం అలాంటి వ్యక్తిని కామారెడ్డి ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బీసీలను అవమాన పరుస్తూ రిజర్వేషన్లు ఇచ్చేది లేదు ఒక్క తెలంగాణలో ఇస్తే దేశమంతా అడుగుతారు అని మాట్లాడడం సిగ్గుచేటనే విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు ముదా%శీ% అరుణ్, నాయకులు మోహన్ ,సత్యం ,మంద శీను, దశరథ్, రాహుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బందులో భారీ బీసీ ర్యాలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్):** 42% బిసి రిజర్వేషన్ అడ్డుకున్నందుకు నిరసన వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీసీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బిసి జేఏసీ అధ్యక్షుడు అబ్రబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో బిసి రాష్ట్ర బంద్ పిలుపుమేరకు దోమకొండలో సంపూర్ణ బందును పాటించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ కమ్యూనిస్ట్ పార్టీలు, ఐక్యమై మహాత్మా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా శివరాం మందిర్ రోడ్ అంగడి బజార్ బురుజు ఊరడమ్మ పలుకు గడ్డ మసీదు రోడ్ ల మీదుగా బైకులపై భారీ ర్యాలీ నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్ కు అనుకూలంగా నినాదాలు చేశారు తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు కల్పించాలి తమిళనాడు రాష్ట్ర తరహాలో తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు ప్రసంగించారు. 42 శాతం రిజర్వేషన్ను అడ్డుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు బిపి మండల్ కమిషన్ నివేదిక ప్రకారం 56% రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల ఓట్లు లేకపోతే పార్టీలు ప్రభుత్వాలు మనం కూడా సాగించలేవని ఈ నిజం గ్రహించాలని డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీ ప్రతినిధులు లేకపోవడం వల్లనే దశాబ్దాలుగా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అబ్రబోయిన స్వామి ,తీగల తిరుమల గౌడ్, కుంచాల శేఖర్,, ఐరని నరసయ్య ,తిరుపతి గౌడ్, సీతారాం మధు ,నాగారపు రాములు ,మల్లేష్ యాదవ్, శమీ ,పాలకుర్తి శేఖర్, బొమ్మరి శ్రీనివాస్, పున్న లక్ష్మణ్ ,నహీం, కుంచాల సత్యం ,బుర్ర రవి, గోపి ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే రీ-వర్క్ చేయించి బాధ్యత వహింపజేస్తామని తెలిపారు సమావేశంలో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం, శానిటేషన్ సమస్యలు, పనుల పురోగతి వంటి అంశాలు చర్చించారు . ఎల్లారెడ్డి బస్టాండ్ పరిసరాల్లో శానిటేషన్ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు గుర్తించి, సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత పనులను సకాలంలో, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష జరిగింది. పనుల ఆలస్యానికి కారణమైన అంశాలను అధికారులతో చర్చించి, తక్షణమే వాటిని పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన అన్ని అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# బందు ఎవరికి వ్యతిరేకంగా జరుగుతుంది

**తమ రాజకీయ లబ్ధి కోసమేనా**



**ఆలేరు అక్టోబర్ 18. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలో ప్రత్యేక తీర్మానం చేసి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటుకు ఆమోదం కోసం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాన్ని తిరస్కరించకుండా, ఆమోదించకుండా ముస్లింల పేరుతో కాలయాపన చేసిన బిజెపి సైతం బందులో పాల్గొనడంతో ప్రజలు నవ్వుకున్నారు. రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఇద్దరు కేంద్ర మంత్రులు పదవులలో కొనసాగుతూ రాష్ట్ర బీసీలకు న్యాయం చేయకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు అనుకుంటున్నారు. బీసీలకు 42 శాతం తీర్మానం చేసింది కాంగ్రెస్, కాలయాపన చేసిన బిజెపి పార్టీలు సైతం బందులో పాల్గొని ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా బీసీలకు పై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి రాష్ట్రం నుండి ప్రాథమిక వహిస్తున్న ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేయాలని కోరుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిజెపి ఎంపీలు ప్రయత్నించకుంటే, బీసీల ఆగ్రహానికి గురవుతారని అంటున్నారు.

అఖండ భూమి

ఆదివారం 19-10-2025

# ట్రాక్టర్ ఢీకొని మహిళ దుర్మరణం..





**వలిగొండ ప్రతినిధి అక్టోబర్ 18. ( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కట్పల్లి గ్రామంలో తేదీ: అక్టోబర్ 18 శనివారం రోజున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుంకిశాల గ్రామ నివాసి అయిన సుజాత ప్రస్తుతం వలిగొండలో నివసిస్తున్నారు. నాగారం సబ్ సెంటర్ పరిధిలోని వర్కట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న సుజాత స్కూటీపై వలిగొండ వైపు వెళుండగా ట్రాక్టర్ ఢీకొని ఈ ప్రమాదంలో సుజాత అక్కడికక్కడే దుర్మరణం చెందింది పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు





**ఆలేరు అక్టోబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కొత్తోజ్ వెంకటేష్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న 2005, 06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులు తమ వంతు సహాయంగా బియ్యం, నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబానికి నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీరకూరి ప్రదీప్, రావులపల్లి సంతోష్, మంగ అరవిందు, వస్పరి సంపత్, జూకంటి కృష్ణ, కుందెన చైతన్య, నరేష్, డొంకెన కిషోర్,, వెంకటేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పాకలపాటి 14వ వార్షికోత్సవం.



**జి.మాడుగుల అక్టోబరు 18, అఖండ భూమి:** భక్తి భావంతో పాటు సన్మార్గంలో నడవాలని మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు తెలిపారు. జి.మాడుగుల మండల కేంద్రంలో స్థానిక రామాలయం లో వెలసిన శ్రీ పాకలపాటి గురుదేవుల 14వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం, పాకలపాటి గురుదేవుల ఆలయాల్లో మాజీ మంత్రి ఎం.బాలరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని 17 పంచాయతీలో పలు ఆలయాల్లో పనిచేస్తున్న 200 మంది అర్చకులకు శ్రీ పాకలపాటి గురుదేవులు ఫోటోలను అందజేసి సాలువలతో ఘనంగా సన్మానించారు. మహిళ అర్చకులకు చీరలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాకలపాటి గురుదేవులతో ఉన్న అనుబంధాన్ని మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు తోపాటు పలువురు పంచుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, సర్పంచ్ రాంబాబు, కూటమి నాయకులు ఎం రామరాజు, సింహాచలం రాజు, ఎం.మత్స్యరాజు బాబూరావు, స్థానిక అర్చకులు సన్యాసిరావు, భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 18 అఖండ భూమి న్యూస్:** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ఐదు అంగన్వాడి సెంటర్లకు నాతవరం గ్రామపంచాయతీ నిధులు 10 వేల రూపాయలతో ఐదు అంగన్వాడి సెంటర్లలో సీలింగ్ ఫ్యాన్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గొల గా ని రాణి నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు వైఎస్సార్సీపి మేధావుల విభాగం నాతవరం మండల అధ్యక్షులు పైల పోతురాజు గ్రామపంచాయతీ కార్యదర్శి లాలం శేషు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురం భాష్యం పాఠశాలలో ముందస్తు దీపావళి పర్వదిన వేడుకలు



**మార్కాపురం అఖండ భూమి:** మార్కాపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి పర్వదిన వేడుకలు ప్రకాశం జోన్ జెడ్ వో శ్రీకృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ కె.వి. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించే విజయంగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని వివరించారు.బాణాసంచా కాల్చేటప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలన ఉపాధ్యాయ సిబ్బంది తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ హేమసుధ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు జగ్గంపేట నుండి తరలిన టిడిపి శ్రేణులు

కేక్ కట్ చేసి సంబరాలు చేసిన జగ్గంపేట టౌన్ టిడిపి నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 18:** జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ వేడుకలకు జగ్గంపేట మండలం నుండి వేలాదిగా కూటమి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. జగ్గంపేట టౌన్ టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పీల మహేష్, నండ్ల చిరంజీవి, వెలిశెట్టి బుజ్జి, బాలాజీ రెడ్డి, కోడూరి రమేష్, ముక్క పాలు బాబు, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, జగ్గంపేట లోని వివిధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాతవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో పాల్గొన్న

తాసిల్దార్ ఏ వేణుగోపాల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 18 అఖండ భూమి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాతవరం మండల కేంద్రంలో శనివారం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయంలో వద్ద చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది మండల ప్రత్యేక అధికారి ఎం మంగ వేణి చే మొక్కల నాటారు అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనంపై విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు ఏపీవో పార్థసారథి పంచాయతీ కార్యదర్శి లాలం శేషు వెలుగు సిబ్బంది మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

## సూపర్ జి ఎస్టీ తో లాభాలు.



**జి.మాడుగుల, అక్టోబర్ 18. అఖండ భూమి:** సూపర్ జిఎస్టీ వల్ల నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని కూటమి నాయకులు శనివారం జి.మాడుగుల లో ఇంటింటి కార్యక్రమం చేపట్టారు. జి ఎస్టీ వల్ల ఎలాంటి వస్తువులు ఎంత మేరకు తగ్గుముఖం పడుతుంది అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమెలి చిట్టిబాబు, కిముడు కళ్యాణం, కొండల రావు, అప్పారావు, భీమ్ బాబు, కొండబాబు నాగబ్బయి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో కల్లుగీత కార్మిక సంఘం నాలుగో మహాసభ







**వలిగొండ అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గణేష్ ఫంక్షన్ తేది.18.10.2025, నాలుగవ కల్లుగీత కార్మిక సంఘం మహాసభ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు అమరులు బొమ్మగాని ధర్నాభిక్షం ఎస్సార్ దాట్ల అధ్యక్ష కార్యదర్శులు నాయకత్వంలో 1957 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కల్గీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ జరిగింది లాంటి అనేకమంది నిస్వార్థ సంఘంలో ఎంతో మంది పనిచేశారు వేలంపాటల విధానం రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయాలని మైఫేస్ విధానం రద్దు చేయాలని చెట్టుపై హక్కు మాకే ఉండాలని భూసం రాగడాల అరికట్టాలని వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదిత డిమాండ్లపై అనేక పోరాట చేసి విజయం సాధించాము బహుల జాతి కంపెనీల లిక్కర్ మరియు శీతాల పానీయాలు ఉత్పత్తుల ధాటికి తట్టుకోలేక కళ్ళు అమ్మకాలు పడిపోయాయి ఫలితంగా వృత్తిలో ఉపాధి దొరకక బతుకుతెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు మన కార్మికుల వలస బాట పడుతున్నారు. మరో ప్రక్క వృత్తిలో ప్రమాదాలు జరిగి వేలాది మంది వికలాంగులు అవుతున్నారు చనిపోతున్నారు క్రమంగా వృత్తి చేసే కార్మికులు తగ్గుతున్నారు కావున చెట్ల పెంపకానికి భూమి ఇవ్వడం కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించడం వృత్తిని ఆధునికరించిన పై దృష్టి సారించాలి నేటి ప్రభుత్వం గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా పెండింగ్లో పెట్టింది గీత వృత్తిలో ప్రమాదం నివారించడానికి రక్షణ కవచం పంపిన ప్రారంభించి సంస్థ దాటినప్పటికీ అతి కొద్ది మందికి మాత్రమే ఇచ్చారు అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ గీత కార్మికులందరినీ రాజకీయ పార్టీల అతీతంగా సమీకరించేందుకు నందనంలో నీరా మరియు తాటి ఉత్పత్తుల ప్రాజెక్టు ప్రారంభించాలి. ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్ 4000 పెంచి సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు అయిన ప్రతి గీత కార్మికుడికి పెన్షన్ఇవ్వాలి సొసైటీ సభ్యులందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరి కిష్టయ్య గారు, రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గారు గాజుల ఆంజనేయులు గారు, తూర్పునూరి శంకరయ్య, కొండూరు సత్తయ్య, అంజయ్య, మద్దెల మారయ్య, గంధమల్ల గోపాల్,లోడ్ మల్లయ్య, మరియు గ్రామాల్లోని గ్రామంలోని సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు పెద్ద ఎత్తున మహాసభ కి హాజరయ్యారు. అనంతరం ఈ మండల మహాసభలో నూతనగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా పబ్బతి మల్లేశం గారు ప్రధాన కార్యదర్శిగా పల్సం స్వామి గారిని ఎన్నుకోవడం జరిగింది.

# చింతూరు కాలనీ రోడ్లు వెయ్యండి..మహా ప్రభో..

నడవడానికి కూడా వీలు లేని విధి రోడ్లు..రోడ్ల నిర్మాణానికి వచ్చిన పంచాయితీ రాజ్ కి నిధులు ఏమైనట్టు...?

తరతరాలుగా మారని చింతూరు వాసుల బ్రతుకులు..

అమలుకు నోచుకోని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ అభివృద్ధి పనులు. అధికారులు విధుల్లోకి వచ్చి సుమారు 2 సంవత్సరాలు..

అలా అలా ఉన్న రోడ్లకి తమ వొంతు సాయం చేస్తూ మరమ్మతులు చేస్తూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజల మనస్సు గెలుచుకున్న మహనీయులు జమాల్ ఖాన్..

రోడ్లు వెయ్యకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తాం అంటున్న చింతూరు బి సి కాలనీ వాసులు.





**చింతూరు డివిజన్ యర్రం కాశి. అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్ (ప్రత్యేక కథనం):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో మారని కాలనీవాసుల బ్రతుకులు. తరాలు మారుతున్న సంవత్సరాలు గడుస్తున్న డివిజన్ కేంద్రమైన చింతూరు కాలనీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఎటు చూసినా మురికి నీరు ఎటు చూసినా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు కానరానీ పంచాయతీ కార్యనిర్వాహణలు.. ఇప్పటివరకు పట్టించుకోని ప్రభుత్వాలు.. ఈ దయనీయ పరిస్థితుల్లో ప్రజలు విసుగు చెంది కాలం గడుపుతున్నా ప్రజానీకం.ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఆశగా చింతూరు కాలనీ వాసులు ఆశగా చూడటం తప్ప అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. ఇన్ని ప్రభుత్వాలు మరీనా కొత్తరోడ్లు పనులకు నోచుకోలేదు..గత ప్రభుత్వం హయాంలో ఒకసారి బి సి కాలనీ లో కొలతలు ఒకవైపు కొలిచి మరొకవైపు రోడ్లు వేశారు..మళ్ళీ ఇంకొక నాయకులు వచ్చి రోడ్లు వెయ్యనిదే విధుల్లోకి తిరిగను అని చెప్పి పట్టుదలతో రోడ్ల పనులు మొదలు పెడితే..మరొకళ్ళు వచ్చి ఎలక్షన్ కోడ్ అమలులో వున్నప్పుడు రోడ్లు ఎలా వేస్తారు అని ప్రశ్నించగా..అది కూడా ఆగిపోయింది.. ఇక అభివృద్ధి కి నోచుకోక పూర్తి సహనం కోల్పోయిన బి సి కాలనీ,ఎస్ టి కాలనీ వాసులు..ఈ ఎన్నికలను బహిష్కరించాలి అని కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు స్పందించి వీధి రోడ్లని వేస్తారేమో చూడాలి..అయితే గుడ్డి కన్నా మెల్ల నయ్యం అన్నట్టు..పెద్ద మనసుతో చింతూరు మండల తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన ట్రస్ట్ ద్వారా రోడ్లు మరమ్మతులు చేస్తూ ప్రజల గుండెల్లో ఒక ఆశ కల్పిస్తున్నారు..గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం చింతూరు లో ఐ టి డి ఏ ని అంగరంగ వైభవంగా చింతూరు లో ప్రారంభించారు..అయితే ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క ఉన్నత అధికారులు రోడ్లు వెపించలేకపోయారు..అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం డివిజన్ కేంద్రం అయిన చింతూరు లో కాలనీ రోడ్లు వెయ్యాలి అని మండల కేంద్రంలోనే అభివృద్ధి నోచుకోకపోతే గ్రామాలలో ఎలా అభివృద్ధి జరుగుతోంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

కాకినాడ ఎంపీ,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, వేలాదిగా అభిమానులు తరలివచ్చారు.







**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 18:** జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు, తుని, కాకినాడ, కాకినాడ రూరల్, మండపేట, అమలాపురం ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, పంతం నానాజీ, అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, తదితరులు హాజరై ఎమ్మెల్యే నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం నుంచి దాదాపు 15 వేల మంది నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, అడపా భరత్, జీను మణిబాబు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్లా అర్జున సారథి, పుష్కర, ఏలేరు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్లు అడబాల భాస్కరరావు, బస్వా చిన్నబాబు, ఉంగరాల రాము, ఉండవిల్లి వీర్రాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నియోజకవర్గ మండలాల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

రూ.13 వేల లంచం పుచ్చుకుంటూ దొరికిన వైనం.

వల పన్ని ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు



**తుగ్గలి అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్:-)** తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లో లంచం తీసుకుంటూ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు గా ప చేస్తున్న ఏఈ నరేష్ రూ 13 వేల లంచం పుచ్చుకుంటూ ఏసీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ .రోడ్డు వర్క్ చేసి ఏడాదై నా కూడా ఎం బుక్ రికార్డు చేయలేదు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీ నోట్లను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ కృష్ణారెడ్డి బృందం, ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు.అనంతరం పట్టుబడిన అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.లంచం ఇవ్వాలని ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచ%శీ% డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కార్తీక మాస ధూప దీప నైవేద్యాలు పంపిణీ

దానధర్మ ప్రతినిధి గిరిబాబు, గిరిజన పూజారుల సంఘం అధ్యక్షుడు బలరాం






**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 18 ) : అఖండ భూమి:** కార్తీక మాసంలో ప్రతి ఆలయంలో దీపం వెలగాలనే సంకల్పంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా 50 దేవాలయాలకు ధూప దీప నైవేద్యాల పూజ సామగ్రి పంపిణీ చేసినట్లు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమన్వయకర్త కంకిపాటి గిరిబాబు, జీకే వీధి మండల గిరిజన అర్చకుల సేవా సంఘం అధ్యక్షుడు కొర్ర బలరాం తెలిపారు. కార్తీక మాసం సమీపిస్తున్న నేపథ్యంలో శనివారం మండలంలోని 50 మారుమూల గ్రామాల్లోని దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాస పూజ సామాగ్రిని పంపిణీ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వెనుకబడి ఉన్న ప్రతి దేవాలయంలో కార్తీకమాసంలో నిత్యం దీపం వెలగాలని ఉద్దేశంతో పూజా సామాగ్రి అందజేసినట్లు వారు తెలిపారు. గత మూడు ఏళ్లుగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా కార్తీకమాసంలో ధూప దీప నైవేద్యాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 5 వేల దేవాలయాలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజ సామాగ్రి కంపెనీ చేయటమే కాకుండా పలు ఆలయాలకు విగ్రహాలు పంపిణీ, మైక్ సెట్ లో వితరణ వంటి కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రస్ట్ ద్వారా అందించే ఈ సహాయాన్ని గిరిజన పూజారులు సద్వినియోగం చేసుకోవాలని గిరిబాబు, బలరాం కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన పూజారుల సంఘ ప్రతినిధులు గబులంగి చిన్నబ్బాయి, జర్త రాజబాబు, గణపతి, సద్ద వెంకట్ చిరంజీవి తదితరులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 19-10-2025

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్రం మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్




**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 18 అఖండభూమి న్యూస్:** కూటమి ప్రభుత్వం తోటే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. రాజేంద్రపాలెం గ్రామంలో 5 లక్షల రూపాయలు నిధులతో 200 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి అన్నది కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై అవగాహన ర్యాలీ



**యర్రగొండపాలెం అఖండ భూమి:** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సూపర్ జిఎస్టీ,సూపర్ సేవింగ్స్ పై పట్టణంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో అంబెడ్కర్ సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తిసుకొచ్చిన జిఎస్టీ నూతన సంస్కరణల విధానంతో విద్యుత్ వినియోగదారులకు ఉపయోగిపడే పునరుత్పాదన శక్తి పరికరాలపై తగ్గిన జిఎస్టీ ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.సౌర శక్తి పరికరాలు,పవన శక్తి పరికరాలు,జల విద్యుత్ పరికరాలు,బయో గ్యాస్,హెచ్ పి పంపు పరికరాలపై గతంలో 12 శాతం ఉండేదని,కానీ తగ్గించిన జిఎస్టీతో ప్రస్తుతం ఐదు శాతం మాత్రమే పన్ను ఉందని వివరించారు.దింతో లబ్ధిదారులకు అనేక ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో త్రిపురంతకం ఏఈ సురేష్,సబ్ ఇంజినీర్ నాగేశ్వరరావు,ఎల్ఐలు గురవయ్య,మోహన్ రావు నాయక్,జోసఫ్,సిబ్బంది జనార్ధన్,యర్రగొండపాలెం,పుల్లలచెరువు,త్రిపురాంతకం మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి స్కూల్ లో ఘనంగా గ్రీన్ డే మరియు దీపావళి సంబరాలు



**యర్రగొండపాలెం అఖండ భూమి:** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం లోని గాయత్రి పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛవం హరిత విద్యాలయంలో క్రార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో గ్రీన్ డే దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఆకుపచ్చ యొక్క గొప్పతనం గురించి తెలియచేసారు.మరియు దీపావళీ ప్రాధాన్యతను తెలియచేసారు. ఈభాగంగా కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నాగేశ్వరావు, డైరెక్టర్ పున్నారావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఏ.ఓ శ్రీరామకృష్ణరెడ్డి ఉపాధ్యాయులు వీణా, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, , సుదీర్, వీరయ్య , ప్రసన్న కుమార్ పాల్గోని విజయవంతం చేసారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రస్వచ్ఛమైన గాలి అనే అంశంతో కార్యక్రమం నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల నిర్వాహకులు




**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ న్యూస్ అక్టోబర్ 18:** సున్నిపెంటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా ఇచ్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మా నాయకత్వంలో విద్యార్థిని, విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులచే ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటడం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె. రాజన్న, ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి ఎస్. పూర్ణశ్వర్ రెడ్డి, టి. ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ వై. కిరణ్ కుమార్, కుమారి సాహిదా, మీనాక్షి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ సర్పంచ్



**బొమ్మలరామారం అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని నాగినేని పల్లి గ్రామానికి చెందిన గుజ్జ మాధవి కీర్తిశేషులు లు శ్రీనివాసుల కుమార్తె రమ్య వివాహం అనిల్ కుమార్ తో శనివారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బట్కూరి బీరప్ప హాజరై, వధూవరులను ఆశీర్వదించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు, బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణి

దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ



**సూర్యాపేట, అక్టోబర్ 18,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండల కేంద్రం లోని రాంపురంలో ఇటీవల కాలంలో ప్రమాద వశత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ వాళ్ళ ఇల్లు లోపల వస్తువులు, దుస్తులు, మొత్తం కాలి బూడిదై దాదాపు అందదు ఒకటి యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందనీ,ఈ సందర్భంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని, చాలా విచారం వ్యక్తం చేశారు.ఆ రోజు శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య శ్రీరాముల నాగమ్మ కూలిపనులకు వెళ్లిందని, వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పెద్ద పాప శ్రావణి (20),గోపి (18) సంధ్య (14) చిన్న బాబు అశోక్ (10) కాగా చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**ఆలేరు అక్టోబర్ 17. (అఖండభూమి న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు కందుల శంకర్ లు గాయపడిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హుటాహుటిన వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం కులంపాక గ్రామానికి చెందిన జంగ స్వామి, యాదగిరిగుట్ట మండలంలోని బాపుపేట గ్రామానికి చెందిన కొరటికంటి వీరస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కత్తిపోటుకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ మృతి

షేక్ రియాజ్ ఆచూకీ తెలిపిన వారికి 50 వేల క్యాష్ రివార్డ్..
నడి రోడ్డుపై కానిస్టేబుల్ ను పొడిచి చంపిన నిందితుడు..
సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరం..
కత్తితో పొడిచిన సహాయానికి సహాయానికి ఎవరు ముందుకు రాలేదు..
రోజురోజుకు మానవత్వం మంటగలుస్తుంది
అహోరాత్రులు ప్రజల సేవకే పని చేస్తున్నాం..
మీడియా తో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 18: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను షేక్ రియాజ్ నడిరోడ్డుపై కత్తితో పొడవడం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే దోపిడి, హత్య నేరంలో నిందితుడైన షేక్ రియాజ్ ను శుక్రవారం పోలీస్ స్టేషన్కు తీసుకువస్తుండగా నడిరోడ్డులో కానిస్టేబుల్ ప్రమోద్ కత్తితో పొడిచి పారిపోయాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై శనివారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య చాలా బాధించిందన్నారు. దాడి జరిగిన సమయంలో సహాయం చేయడానికి ఎవరు రాకపోవడం చాలా దారుణం అన్నారు. సంఘటన స్థలంలో ఉన్నవారు ఫోటోలు, వీడియోలు తీస్తూ చూస్తున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆటోలను ఆపిన సహాయానికి ఎవరు ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు మానవత్వం మంట కలిసి పోతుందని, ఒకరికొకరు సహాయం చేసుకుంటేనే ప్రాణాలు నిలబడతాయన్నారు. అహోరాత్రులు ప్రజల సేవకే పనిచేస్తున్నామని నేరాలు, ఘోరాలు జరగకుండా చూస్తూ, ఎన్నో నేరాలను చేదిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఒక కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజలు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

# పరిశుభ్రమైన పచ్చని వాతావరణం కోసం అవగాహన ర్యాలీ

ముసురుమిల్లి గ్రామంలో "స్వచ్ఛమైన గాలి ససా" కార్యక్రమం




**రంపచోడవరం, అక్టోబర్ 18బీ (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ముసురుమిల్లి గ్రామ పంచాయతీ పరిధిలో "ససా స్వచ్ఛమైన గాలి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం పాల్గొన్నారు. చిన్న బారంగి గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీ గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. విద్యార్థులు, గ్రామ ప్రజలు కలిసి పరిశుభ్రమైన వాతావరణం, చెట్ల సంరక్షణపై నినాదాలతో గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగించారు.

**పరిశుభ్రత మనందరి బాధ్యత వంశి కుంజం**

ఈ సందర్భంగా వంశి కుంజం మాట్లాడుతూ, "స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం మనందరి జీవితానికి ఆధారం. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడంలో భాగస్వాములు కావాలి. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, మన పరిసరాలు శుభ్రంగా ఉంచడం అంతకంటే ముఖ్యం" అని పిలుపునిచ్చారు. అలాగే ఆయన ప్రజలకు సందేశమిస్తూ, "ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. మన పరిసరాలను కాపాడటం అంటే మన ఆరోగ్యాన్ని కాపాడినట్టే" అన్నారు.

**స్కూల్ ఆవరణ శుభ్రపరిచిన అధికారులు, విద్యార్థులు**

కార్యక్రమం ముగిసిన అనంతరం ఎంపీపీ స్కూల్ ఆవరణలో పెరిగిన తుప్పలు, చెత్తను శుభ్రం చేశారు. విద్యార్థులు, గ్రామ సిబ్బంది, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రాజశేఖర్, హార్టికల్చర్ అసిస్టెంట్ సౌజన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోషిణి, వెల్ఫేర్ అసిస్టెంట్ బాపన్నమ్మ, మహిళా పోలీస్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**పచ్చని గ్రామం ఆరోగ్యవంతమైన సమాజం**

ససా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కాకుండా, యువతలో పరిశుభ్రతపైన చైతన్యాన్ని పెంచడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# పుల్లలచెరువు లోవింత రాజకీయం

వలస నాయకులదే పెత్తనం




**పుల్లల చెరువు అఖండ భూమి అక్టోబర్ 18న్యూస్:** పుల్లలచెరువు మండలంలో వింత రాజకీయం కనిపిస్తుంది. పార్టీ కండువాలు కప్పుకోం కానీ మాకు పనులు మాత్రం కావాలంటూ కొందరు నాయకులు అటు వైసిపి, ఇటు టిడిపి మండల స్థాయి నాయకుల చుట్టూ తిరుగుతున్నట్టు సమాచారం. ఆ పార్టీ కండువా కప్పుకుంటే వీళ్ల దూరమవుతారని, ఈ పార్టీ కండువా కప్పుకుంటే వాళ్లు దూరమవుతారు. అంటూ రెండు పడవల రాజకీయం చేస్తూ కొందరు వారి సంపాదన కోసం. అటు ఇటు తిరుగుతున్నారని పలుచోట్ల టిడిపి కార్యకర్తల నోట వినిపిస్తుంది. మరి కొందరైతే విచిత్రంగా అటు వైసీపీతో జిల్లాస్థాయి పనులు, ఇటు టిడిపితో మండల స్థాయి పనులు చేయించుకుంటూ రెండువైపులా లాభం పొందుతూ ఎంజాయ్ చేస్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. ఎటు చూసిన తెలుగు తమ్ములకు పనులు కావడం లేదని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఈ వింత రాజకీయానికి చెక్కు పెట్టేది ఎట్లా అంటూ రెండు పార్టీలలోను పార్టీ శ్రేణులు ప్లాన్ ల మీద ప్లాన్ లు చేస్తున్నట్లు వినికిడి ఎర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో వైసిపి వారు చక్కగా పనులు చేయించుకుంటున్నట్లు, ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఇలాంటి నాయకులకు ,పార్టీలో స్థానం కల్పించి గౌరవిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆవేదన.పుల్లలచెరువు మండల టిడిపి నాయకులు వైసిపి వారిని వెంట వేసుకొని వింతైన రాజకీయం చేస్తున్నారు. టిడిపి కార్యకర్తల ను పట్టించుకోలేదన్న భావన తెలుగు తమ్ముళ్లు లో ఉన్నట్టు సమాచారం రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి నాయకులకు ఓటు వేయాలా... లేదా వైసీపీ వారికి వేయాలా... ప్రజలకు అర్థం కాక వింతైన రాజకీయానికి తలలుపట్టుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు కావస్తున్న, ఇప్పటికీ పుల్లలచెరువు మండలంలో ఏ కార్యాలయంలోనైనా తెలుగు తమ్ముళ్లకు పనులు చేయొద్దు అంటూ ఓ మండల స్థాయి నాయకుడు అధికారులకు చెప్పినట్టు సమాచారం. ఓ వైసిపి నాయకుడికి చేయాలంటూ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు మండలంలో వినికిడి, ఇలాంటి నాయకులు ఉన్నంతకాలం ఏ పార్టీలోనైనా కార్యకర్తలకు, సరైన గుర్తింపు ఇవ్వరు తెలుగు తమ్ముల చెప్పుకుంటున్నట్లు సమాచారం. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఇలాంటి వారిని పక్కన పెట్టి నిజమైన తెలుగు తమ్ముళ్లకు సమసస్థానం కల్పిస్తారో కల్పించ రో వేసి చూడాలి మరి!

# బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకుసీఎం రిలీఫ్ ఫండ్

## చెక్కులను సుండి పెంట టిడిపి కార్యాలయం నందు బాధితుల అందజేసిన టిడిపి నాయకులు



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ న్యూస్ అక్టోబర్ 18:** శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో, శ్రీశైలం ఇంచార్జ్ యుగేందర్ రెడ్డి , సహకారంతోఎర్ర సాయి కుమార్ -25,000,షేక్ నన్నే -10,000) మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సున్నిపెంట టిడిపి కార్యాలయం నందు టిడిపి నాయకుల చేతుల మీదుగా వారి ఆధ్వర్యంలో సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలుగుదేశం పార్టీ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి పేద ప్రజల కు అండదండలుగా నిలుస్తుందని నిరుపేదలు అయినటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రతి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన వ్యక్తి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని నామస్మరణం చేసుకోవచ్చని బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ మహోన్నత కార్యక్రమం చేపట్టి పేదల ఎమ్మెల్యే అని నిరూపణ చేసుకోవడం జరుగుతోంది అన్ని నియోజకవర్గాల కన్నా శ్రీశైలం నియోజకవర్గం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యలకు అందించేందుకు ముందు వరుసలో ఉందనే చెప్పుకోవచ్చు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన ప్రతి వ్యక్తి ప్రతి బాధ్యుడు శ్రీశైలం ఎమ్మెల్యేబుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకోవచ్చు అని టిడిపి నాయకులు ఈ ప్రకటనలో తెలిపారు కార్యక్రమం లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగేళ్ల సురేష్, క్లస్టర్ ఇంచార్జి ఉమా మహేశ్వర్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎస్.కెసుభాని, గాదంమల్లేష్, ఆసాదిప్రవీణ్ తేజ,నాగేళ్ల రూపాస్, ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

## ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 18):** జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా తమ అనుచరులు, కూటమి శ్రేణులతో కలిసి హాజరై, నెహ్రూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా స్వయంగా నెహ్రూ తో కలిసి కేక్ కట్ చేయించి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు జ్యోతుల నెహ్రూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించి ప్రజలకు మరింత సేవలందించాలని, వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ వేడుకల్లో ఆమె తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నెహ్రూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన కలెక్టర్ రాజబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన తాడిపర్తి చంద్రశేఖర్

నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు



**యర్రగొండపాలెం అఖండ భూమి:** వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాలకు చెందిన సుమారు 1300 మంది నిర్వాసితుల పేర్లు అవార్డులో లేవని వారి వివరాలు ఎంక్వయిరీ చేసి అవార్డులో నమోదు చేయాలని తెలియజేశారు. అంతేకాకుండా నిర్వాసితుల ఒక్కొక్కరి దగ్గర నుండి కూటమి నాయకులు 20 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు కలెక్టర్ కి వివరించారు. నియోజకవర్గంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లకు తెలియకుండా నిధులు గోలమల్ చేస్తున్నారు అని అలాంటి పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలియజేశారు. కేంద్రంలో గత ప్రభుత్వంలో కోటి 80 లక్షలు రూపాయలతో రైతు బజార్ నిర్మించారు. వీధులలో అమ్ముకునే వారినీ రైతు బజార్లు అమ్ముకునేటట్లు చర్యలు తీసుకొని రైతు బజార్ నీ ఉపయోగించుకోవాలని వివరించారు. మంగళగిరి ఎయిమ్ ఆసుపత్రి కి వారంలో ఒకరోజు ఆర్టిసి బస్సు ఏర్పాటు చేయాలని అలా కుదరని పక్షంలో ప్రస్తుతం వినుకొండ నుంచి వెళు_న్న బస్సు ని యర్రగొండపాలెం నుండి వెళ్లేటట్లు ఏర్పాటు చేయాలని వివరించారు.వై పాలెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్(యంయల్ఏ) కి తెలియకుండా సభ్యుల్ని నియమించారు. అలా నియమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వివరించారు. తిరుమలగిరి కాలనీకి చెందిన చెంచు గిరిజనులకు గతంలో ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే ప్రస్తుత విఆర్ఓ అక్కడున్న వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వేరే వారికి అక్రమంగా ఆన్లైన్ చేసి కట్టడాలను కుల్చడానికి జెసిబిలను తీసుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ విఆర్ఓపై ఎంక్వయిరీ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, వెలుగొండ ప్రాజెక్టు చెందిన నిర్వాసితులు, రైతులు పాల్గొన్నారు.

# కత్తిపోటుకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ మృతి

షేక్ రియాజ్ ఆచూకీ తెలిపిన వారికి 50 వేల క్యాష్ రివార్డ్..

నడి రోడ్డుపై కానిస్టేబుల్ ను పొడిచి చంపిన నిందితుడు..

సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరం..

కత్తితో పొడిచిన సహాయానికి ఎవరు ముందుకు రాలేదు..

రోజురోజుకు మానవత్వం మంటగలుస్తుంది..

అహోరాత్రులు ప్రజల సేవకే పని చేస్తున్నాం..

మీడియా తో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 18: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను షేక్ రియాజ్ నడిరోడ్డుపై కత్తితో పొడవడం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దోపిడి, హత్య కేసుల్లో నిందితుడైన షేక్ రియాజ్ ను శుక్రవారం పోలీస్ స్టేషన్కు తీసుకువస్తుండగా నడిరోడ్డులో కానిస్టేబుల్ ప్రమోద్ కత్తితో పొడిచి పారిపోయాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసు శాఖ వారు లాంచనంగా అంత్యక్రియలను పూర్తి చేశారు.

అనంతరం ఈ ఘటనపై పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య చాలా బాధించిందన్నారు. దాడి జరిగిన సమయంలో సహాయం చేయడానికి ఎవరు రాకపోవడం చాలా దారుణం అన్నారు. సంఘటన స్థలంలో ఉన్నవారు ఫోటోలు, వీడియోలు తీస్తూ చూస్తున్నారే కానీ సహాయం చేయడానికి ముందుకు రాలేదన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆటోలను ఆపిన ఆపకుండా వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు మానవత్వం మంట కలిసి పోతుందని, ఒకరికొకరు సహాయం చేసుకుంటేనే ప్రాణాలు నిలబడతాయన్నారు.




అహోరాత్రులు ప్రజల సేవకే పోలీసు శాఖ పనిచేస్తుందని నేరాలు, ఘోరాలు జరగకుండా చూస్తూ, ఎన్నో నేరాలను చేదిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఒక కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజలు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

## బిసి ఉద్యమం కోసం 35 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న

42 శాతం రిజర్వేషన్ ఇచ్చేంత వరకు మా పోరాటం ఆగదు



**సూర్యాపేట, అక్టోబర్ 18,(అఖండ బూమి న్యూస్):** బిసిల ఉద్యమం కోసం గత 35 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న అని తెలంగాణ స్టేట్ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టి పెల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ బందు కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అగ్రవర్ణాలను ఒక విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఒక విధంగా చూస్తున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం అమలు చేయాలని హైకోర్టు ఇచ్చిన స్టేలను ఎత్తివేసి చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా బీసీలను అణాగ తొక్కుతున్నారని అన్నారు. ఈరోజు అఖిల పక్షాలు అన్ని బిసి బందు కు మద్దతు ఇచ్చారని తెలిపారు. మరి అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నాయి కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేది ఏ ప్రభుత్వమో తెలవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచి కొమ్ము వెంకట్, మన్నె హరి, మహిళా అధ్యక్షురాలు బత్తుల కౌసల్య, అన్నేపర్తి పద్మ, భూతరాజు వెంకన్న, కోడిశాల బిక్షపతి గౌడ్, సుధాకర్, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం





**బెల్లంపల్లి అక్టోబర్ 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది,ఈ బంద్ కు రాజకీయ పార్టీలతో పాటు అన్ని యూనియన్ లు,వ్యాపార సంస్థలు మద్దతు పలకడం జరిగింది.పట్టణంలో అన్ని షాపులు మూసి వేసి అంపూర్ణానంగా బందులో పాల్గొంటున్నారు.ఈసందర్భంగా మహిళ బీసీ సంఘం అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ మాట్లాడుతూ..ఏదైతే బీసీలు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన విధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం కల్పించాలని వారు అన్నారు.ఒకవేళ రాజ్యాంగ పరమైన ఇబ్బందులు తలెత్తినా,రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అదే స్థాయిలో రిజర్వేషన్ ఇవ్వాలని వారు కోరారు.దేశంలో బీసీలు 60 శాతం ఉన్న రిజర్వేషన్ మాత్రం 27 శాతం మాత్రమే ఉందన్నారు.బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ బిల్లు తక్షణమే తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ బంద్ కు మద్దత్తు తెల్పిన రాజకీయ పార్టీలకు యూనియన్ నాయకులకు వ్యాపార సంఘాలకు,విద్య సంస్థలకు వాణిజ్య రంగాలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు...

# ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా యానంలో దీపావళి షాపులు మామూళ్ల మత్తులో అధికారులా?



**యానాం అక్టోబరు18 (అఖండ భూమి)** యానాం నియోజకవర్గంలో జనావాసాలు,మెయిన్ రోడ్డు,బస్టాండ్,పెట్రోల్ బంకుల సముదాయాల వద్ద సుమారు కోట్ల రూపాయిల విలువచేసే బాణాసంచాతో అమ్మకాలు జరుపుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారులంతా శివకాశి తదితర ప్రాంతాలనుంచి సుమారు రూ.60కోట్ల మేర బాణాసంచాను లారీల్లో తీసుకువచ్చి నివాసాలచెంత స్టాకు నిల్వఉంచారని దీనికి తోడు హోల్-సేల్ షాపులు సైతం గత నెలరోజుల నుంచి వ్యాపారం నిర్వహిస్తున్నారని, కొన్ని దుకాణాలు యానాం నియోజకవర్గంలో నిత్యం కిటకిటలాడే వ్యాపార సముదాయాల మధ్య కె-జంక్షన్ సమీపంలో మరికొన్ని పెట్రోలుబంకులకు సమీపంలో,కొన్ని బస్టాండ్ల వద్ద మరికొన్ని అపార్ట్మెంట్లు మరియు జనావాసాల ప్రాంతాల్లో వ్యాపారం నిర్వహిస్తున్నారని ఈ నేపథ్యంలో అధికసంఖ్యలో లారీల బాణాసంచా సరుకు అక్కడే నిల్వ ఉంచడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని వాపోతున్న ప్రజలు..బాణాసంచా దుకాణాల్లో సుమారు 100 కేజీల వరకు బాణాసంచా సామాగ్రి ఉండాలని కానీ ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా సుమారు 2000 కేజీల బాణాసంచా సామాగ్రితో వ్యాపారాలు సాగిస్తున్నా సరే సంబంధిత అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా సరే కనీసం తనిఖీ చేయడానికి కూడా అధికారులు వెళ్లడం లేదని,ఒకవేళ తనిఖీకి వెళ్లినా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అడ్డుపెట్టుకొని దుకాణ దారులవద్ద సంబంధిత అధికారులు మామూళ్లు తీసుకుంటున్నారని విమర్శలు లేకపోలేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..

## పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన జీవితం

యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు




**యర్రగొండపాలెం అఖండ భూమి:** యర్రగొండ పాలెంలోని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు శనివారం పంచాయతీ కార్యదర్శి పి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు.ఎంపీడీఓ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమమని దీనిలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర దినంగా ప్రకటించి, ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం మొదటి అడుగు అని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, భవిష్యత్తు అవసరాల పట్ల మానవ సమాజం తీసుకోవాల్సిన బాధ్యతగల నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీ కార్యదర్శి రామసుబ్బయ్య,ఏపీవోలు నాగేశ్వరావు,శైలజ, టీడీపీ నాయకులు మండల అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, టిడిపి నాయకులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోట మహేష్ నాయుడు,షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్),కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్, చేదూరి కిషోర్, చేదురి కిషోర్ ,సుబ్బారావు, దొంతా వెంకట్రావుగౌడ్, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకి' నూతన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు.




**ఆలమూరు,అక్టోబర్ 18( అఖండ భూమి న్యూస్):** నిత్య నూతనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి రెండు తెలుగు రాష్ట్రాలలో ఎడిటర్ కర్రి పూర్ణ రెడ్డి ఆధ్వర్యంలో వెలువడబోతున్న అవినీతికి వ్యతిరేకి నూతన తెలుగు దినపత్రికను శనివారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆయన పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన ఎడిటర్ కె పూర్ణారెడ్డిని అభినందించి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని ఎమ్మెల్యే బండారు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలకం అని అన్నారు.మీడియా రంగం చాలా ఉధృతంగా విస్తరిస్తుందనీ, పత్రికలు సాంకేతికతను అందింపుచ్చుకుని మరింత సందేశాత్మక రీతిలో ఉపయోగపడాలన్నారు.సమాజంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ సమాజం పట్ల ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. నూతనంగా ప్రారంభించిన అవినీతికి వ్యతిరేకి తెలుగు దినపత్రిక ప్రజలకు మరింత చేరువకావాలని

## టి. గోకులపాడులో వ్యక్తి ఆత్మహత్య

హత్య చేసారని కుటుంబ సభ్యుల అనుమానం

**క్రిష్ణగిరి అక్టోబర్ 18 ( అఖండ భూమిన్యూస్)** మండల పరిధిలోని టి. గోకులపాడు గ్రామంలో బోయ పూల సూర్య చంద్రుడు(30) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 17వ తేదీ రాత్రి సూర్యచంద్రుడు ఇంట్లో భోజనం చేసి పడుకున్నాడని, ఎంత పిలిచిన ఇంట్లో నుంచి సమాధానం రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు బలవంతంగా తెరచి చూడగా గవాచికి చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య సూరి బాబు అనే వ్యక్తితో చనువుగా ఉన్నదని అనుమానంతో ఈ విషయంపై తన భార్యను నిలదీశాడు. దీంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్ళిపోయిందని కాపురానికి రమ్మని పలుమార్లు పిలిచిన రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు మృతుని భార్యతో చనువుగా ఉన్న సూరిబాబు హత్య చేసి ఉరివేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతుని తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. కృష్ణమూర్తి తెలిపారు.

## ఆర్టిఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది శివకుమార్



**శంకవరం అక్టోబర్ 19 (అఖండభూమి న్యూస్):** వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో వైసిపి పార్టీ అనుబంధ విభాగాల నుండి నియోజకవర్గం లో పలువురు పార్టీ నాయకులు కు నామినేటెడ్ పదవులు వరించాయి. ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన న్యాయవాది లింగంపల్లి బికే శివకుమార్ ఆర్టిఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా కార్యదర్శిగా పదవి కి ఎంపికైన శివకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవిని ఎంపిక చేసిన ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పలువురు వైసీపీ పార్టీ నాయకులు శివకుమార్ కు అభినందనలు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

**యర్రగొండపాలెం అఖండ భూమి:** యర్రగొండపాలెం పట్టణంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ గా వెళ్లారు. అనంతరం అధికారులు, కూటమి నాయకులు విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపావళికి తగు జాగ్రత్తలు పాటిస్తూ బాణాసంచా కాల్చుకోవాలని మనవి

చెరుకుపల్లి ఎస్సై పి అనిల్ కుమార్



**చెరుకుపల్లి :అక్టోబర్ 18 ( అఖండ భూమి న్యూస్ ):** మండల గ్రామీణ ప్రజలకు ముందుగా దీపావళి పండగ శుభాకాంక్షలు ఇంటిల్లపాది పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరు సంతోషముగా దీపావళి పండుగను తగు జాగ్రత్తలతో బాణాసంచాను కాల్చుకోవాలని కోరుకుంటునము మండల పరిధిలోని శాంతిభద్రతను ఎవరు ఉపేక్షించిన సహించేది లేదని చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తెనాలి రోడ్డు, ఆరుంబాక జాతీయ రహదారి వెంబడి ఉన్న దీపావళి టపాసుల విక్రయ దుకాణాల వద్ద డ్రోన్ నిఘాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరపాలని. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు నివారించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని, విక్రయ కేంద్రాల వద్ద ఎవరిని కూడా టపాసులు పేల్చకుండా చూడాలని, చిన్నపిల్లలకు పేలుడు టపాకాయలను విక్రయించరాదని ఆయన సూచించారు. అదేవిధంగా పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడైనా పేకాట ,కోడిపందాలు వంటి జూధపు క్రీడలునిర్వహిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటువంటి సంఘటనకు పాల్పడే వారి సమాచారాన్ని తక్షణమే పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు.

## బందుకు మద్దతుతో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి

సిపిఎం, ప్రజా సంఘాల ఆరోపణ





**బూర్గంపాడు అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం స్లిమ్ మైనార్టీల పేరుతో అడ్డుకోవడం సమంజసం కాదని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు జరిగిన తెలంగాణ బంద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల నోటికాడు ముద్దను లాగేసిన బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం బందుకు మద్దతు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావాలని ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందు పాటించడం శుభపరిణామం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తొమ్మిదిలో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల బిల్లు ను గవర్నర్ ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుపడిందని ఆరోపించారు. బీసీలపై బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో 42% రిజర్వేషన్లను ఆమోదించి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బయ్యా రాము, కనుక వెంకటేష్, రాయల వెంకటేశ్వర్లు, ప్రతాప్, చిప్ప రాజు, బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు బొల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు నుంచి హైదరాబాదుకు బస్సు



**యర్రగొండపాలెం అఖండ భూమి:** మార్కాపురం నుంచి యర్రగొండపాలెం మీదగా పుల్లలచెరువు హైదరాబాద్ వరకు బస్సు సర్వీస్ ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు మార్కాపురం డిఎం నరసింహులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 8.45 మార్కాపురంలో బయలుదేరి కుంట,యర్రగొండపాలెం 9.45 మీదుగా పుల్లలచెరువు 10.45 సమయానికి చేరుకుంటుంది. పుల్లలచెరువులో బయలుదేరి ఉమ్మడివరం, మల్లాపాలెం మీదుగా హైదరాబాదు చేరుకుంటుంది.తిరుగు ప్రయాణం హైదరాబాదు బిహెచ్ఎల్ నుంచి రాత్రి 8 గంటల బయలుదేరి వయా పుల్లలచెరువు,యర్రగొండపాలెం మీదిగా మార్కాపురం చేరుకుంటుంది.యర్రగొండపాలెం,పుల్లలచెరువు, మండలాల ప్రజలకు బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం నరసింహులు తెలిపారు. ఆయన వెంట ఆర్టీసీ అధికారిని ధనలక్ష్మి ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణానికి బస్సు ప్రయాణం ఎంతో మేలు



**యర్రగొండపాలెం అ భూమి:** ప్రజలకు సురక్షితమైన ప్రయాణానికి బస్సు ప్రయాణం ఎంతో మేలు అని మార్కాపురం ఆర్టీసీ డిఎం నరసింహులు అన్నారు. శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులతో మాట్లాడుతూ మహిళలందరూ స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకోవడానికి ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని చెప్పారు. అలాగే ఆటోలలో ప్రయాణించటం చాలా ప్రమాదకరమని చెప్పారు. బస్సు ప్రయాణంతో ప్రజలందరికీ సురక్షితమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎం ధనలక్ష్మి, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

## వైపాలెం నూతన సీఐగా అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ




**యర్రగొండపాలెం అఖండ భూమి:** వైపాలెం పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె అజయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.గుంటూరు రేంజి పరిధిలో పని చేస్తున్న అజయ్ కుమార్ బదిలీలో భాగంగా ఇక్కడి వచ్చారు.ఇక్కడ పని చేస్తున్న సిఐ ప్రభాకర్ రావు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన సిఐ అజయ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ,ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.సిబ్బంది నూతన సిఐకి ఘన స్వాగతం పలికారు.

## అఖండ భూమి కథనానికి స్పందించిన ఆర్టీసీ ఆర్ఎం

ప్రతి క్షణం ప్రజల పక్షం అఖండ భూమి తెలుగు దినపత్రిక

ప్రశ్నించడమే అఖండ భూమి తెలుగు దినపత్రిక నైజం

ప్రజల సమస్య పరిష్కారానికై అఖండ భూమి తెలుగు దినపత్రిక కృషి

అఖండ భూమి తెలుగు దినపత్రిక కథనంపై ప్రజల హర్షం వ్యక్తం

పుల్లలచెరువు నుంచి హైదరాబాదుకు బస్సు




AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

అఖండ భూమి

పుల్లలచెరువు నుంచి హైదరా బాద్ కి బస్సు నడపాలి

**పుల్లల చెరువు అఖండ భూమి: అక్టోబర్ 18 న్యూస్:** మార్కాపురం నుంచి యర్రగొండపాలెం మీదగా పుల్లలచెరువు హైదరాబాద్ వరకు బస్సు సర్వీస్ ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు మార్కాపురం డిఎం నరసింహులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 8.45 మార్కాపురంలో బయలుదేరి కుంట,యర్రగొండపాలెం 9.45 మీదుగా పుల్లలచెరువు 10.45 సమయానికి చేరుకుంటుంది. పుల్లలచెరువులో బయలుదేరి ఉమ్మడివరం, మల్లాపాలెం మీదుగా హైదరాబాదు చేరుకుంటుంది.తిరుగు ప్రయాణం హైదరాబాదు బిహెచ్ఎల్ నుంచి రాత్రి 8 గంటల బయలుదేరి వయా పుల్లలచెరువు,యర్రగొండపాలెం మీదిగా మార్కాపురం చేరుకుంటుంది.యర్రగొండపాలెం,పుల్లలచెరువు, మండలాల ప్రజలకు బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం నరసింహులు తెలిపారు. ఆయన వెంట ఆర్టీసీ అధికారిని ధనలక్ష్మి ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..బోడె రామచంద్ర యాదవ్

బోడె రామచంద్ర యాదవ్ కు గజమాలతో స్వాగతం పలికిన యాదవ్ నాయకులు





**యర్రగొండపాలెం అఖండ భూమి:** భారత చైతన్య యువజన పార్టీ యర్రగొండపాలెం ఇన్చార్జి పొలిమి ఆత్మ రాములు కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు బోడె రామచంద్ర యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ మహోత్సవానికి పట్టణంలోని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని బోడె రామచంద్ర యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదవ్ పార్టీ నాయకులు బత్తుల కాటంరాజు యాదవ్, నాయకులు, కార్యకర్తలు, బోడె రామచంద్ర యాదవ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 18:** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాఎస్. నటరాజ అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, తాండవనృత్యం, శివకల్యాణం, నమశ్శివాయతే, శంభో శంకరా, అయిగిరినందిని, లింగాష్టకం, శివోహం తదితర గీతాలకు సహస్ర, హర్షిణి, అక్షిత, వర్షిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా డి. నాగలక్ష్మి మరియు వారి బృందం, నెల్లూరు వారిచే వీణానాదం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగాఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ముమ్మిడి అప్పన్న కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు





**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 18):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన వార్డ్ నెంబర్ ముమ్మిడి అప్పన్న తల్లి ఇటీవల కాలంలో మరణించారు అప్పన్న ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర ఎంపీటీసీ సింద్రిపు భాస్కర్ జువ్వల దొరబాబు కోలా సూరిబాబు పత్తిపాడు వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్లోకి కొత్తగా మారుతి విక్టోరిస్ కారు విడుదల చేసిన జబర్దస్త్ రైసింగ్ రాజు



**రాజమహేంద్రవరం, అఖండ భూమి:** దేశంలో లగ్జరీ కార్ల రంగంలో అగ్రస్థానంలో ఉన్న మారుతి సుజుకి ఈ సెగ్మెంట్ లో మార్కెట్లోకి కొత్త అధునాతన ఫీచర్స్ తో విక్టోరిస్ కారు ను విడుదల చేసింది. స్థానిక ఆథరైజ్డ్ డీలర్ వరుణ్ మోటార్స్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జబర్దస్త్ టీం రైజింగ్ రాజు, ఎస్ బి ఐ డి జి ఎం పంకజ్ లు, జిఎస్ఎల్ మెడికల్ కళాశాల సూపర్డెంట్ కమల్ గుప్తా ముఖ్య అతిథిలుగా పాల్గొని తొలి కారును విడుదల చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ జి ఎన్ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ, మారుతి సుజుకి ఎస్ యు వి సెగ్మెంట్లో ఫైవ్ స్టార్ రేటింగ్ తో, వృద్ధుల, పిల్లల రక్షణ వ్యవస్థ తో పెట్రోలు, సిఎన్జి హైబ్రిడ్ వెర్షన్ మార్కెట్లో వినియోగదారులను ఆకట్టుకుంటుందన్నారు. ఈ సెగ్మెంట్లో ఉన్న ఇతర కంపెనీల కార్ల కన్నా పది రెట్లు అధునాతన సౌకర్యాలు ఈ కార్లో లభిస్తున్నాయన్నారు. పెట్రోల్ వెర్షన్ ధర రూ.13 లక్షల నుంచి 24 లక్షల వరకు, సిఎన్జి వెర్షన్ రూ .14 లక్షల నుంచి 18. 82 లక్షల వరకు హై ఎండ్ స్టాయి లో లభిస్తు న్నాయన్నారు. జిఎస్టి 2.0 లో భాగంగా 40 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఇంత వరకు 50 కార్లు బుకింగ్ అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ సీఈఓ గిరిబాబు, ఆర్టీవో ఆర్ సురేష్, సీనియర్ ఎంవి ఐ శ్రీనివాసరావు, మధు కాను మూర్తి లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్ర పాలెంలో డ్రైనేజీ పనులు శంకుస్థాపన

రాష్ట్ర డిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 18(అఖండ భూమి):** మండలంలో రాజేంద్రపాలెం గ్రామంలో డ్రైనేజీ పనులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జెసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. శనివారం రాజేంద్రపాలెం గ్రామంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఎంవోవి ప్రసాద్ చేతుల మీదగా చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ సమపాలల్లో చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకు వెళ్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అనతి కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెంసర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి మోకాలమ్మ టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సంతకాల సేకరణతో పల్లెల్లో చిచ్చు పెట్టడం తగదు



**క్రిష్ణగిరి అక్టోబర్ 18(అఖండ భూమి న్యూస్)** కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పేరిట పచ్చని గ్రామాల్లో చిచ్చు పెట్టడం వైసిపి నాయకులకు తగ్గదని మండల టిడిపి నాయకులు మర్రి శ్రీరాములు హితవు పలికారు. చిట్యాల గ్రామంలో జరిగిన ఘటనపై ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైసిపి నాయకులు గ్రామాల్లో కార్యకర్తలను గొడవలకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. పీపీపీ అంటే అర్థం తెలియని వైసిపి అధ్యక్షుడు జగన్ రెడ్డి చెప్పే అసత్య ప్రచారాలు నమ్మి ఆ పార్టీ నేతలు గుడ్డిగా ప్రజల వద్దకు వచ్చి అభాసుపాలు అవుతున్నారాన్నారు. గత పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించినందుకు 2024లోనే ప్రజలు వైసిపి పార్టీకి సమాధి కట్టారని నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే గ్రామాల్లో యువతను ఘర్షణలవైపు మళ్ళించి కేసులలో ఇరుక్కునేటట్లు పన్నాగాలు పన్నుతున్నారని ఈ కుట్రలను యువత గమనించాలని ఆయన సూచించారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని అబద్ధం ఓడిపోక తప్పదని రాష్ట్రంలో జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.వైద్య కళాశాలలు, పిపిపి పై తాము ఎప్పుడైనా ఎక్కడైనా చర్చలకు సిద్ధమని వైసిపి నాయకులు సిద్ధమా అని ప్రశ్నించారు.

## "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర"తో పల్లెల అభివృద్ధి దిశగా ముందడుగు

పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ బంగారు ఆంధ్రకు పునాది జనసేన నాయకుడు చారపు వెంకటరాయుడు






**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం గ్రామాల్లో పరిశుభ్రతా చైతన్యాన్ని పెంపొందిస్తోంది. రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెక్రటరీ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల ఎంపీడీఓ సాల్మాన్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారాన్ని "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర దినం"గా గుర్తించి, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు.

**ప్లాస్టిక్ నిషేధం ప్రతి పౌరుడి బాధ్యత**

ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ,

"కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. గ్రామీణ అభివృద్ధికి స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పునాది వేస్తుంది. కాలుష్య నివారణ కోసం ప్రతి పల్లె ముందు అడుగు వేయాలి," అన్నారు. అతను కొనసాగిస్తూ,

"ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోవాలి. ఇంటి నుండి వస్తువులు కొనడానికి వెళ్తూ బ్యాగ్ తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలి. షాపుల్లో ప్లాస్టిక్ కవర్ ఇచ్చినప్పుడు దుకాణదారులను ప్రశ్నించాలి. మనం సృష్టిస్తున్న కాలుష్యమే ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది," అని హెచ్చరించారు. "కాలుష్యాన్ని నివారించేందుకు చెట్లు నాటి, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, మన చుట్టుపక్కల వారికీ అవగాహన కల్పించాలి" అని పిలుపునిచ్చారు

**పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులే మాధ్యమం**

కార్యక్రమం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ పచ్చని వాతావరణాన్ని ఏర్పరచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మెడికల్ సిబ్బంది, స్కూల్ యాజమాన్యంతో పాటు అనేక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**కూటమి నేతలు ఐక్యంగా పాల్గొని ప్రజల్లో చైతన్యం**

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, సీనియర్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, అన్నారం, జనసేన మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు, కొండ్ల సురేష్ రెడ్డి, కట్టమూరి వీరబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

**పచ్చని ఆంధ్ర బంగారు ఆంధ్ర**

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు నూతన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రజల సహకారంతోనే పచ్చని, స్వర్ణమైన ఆంధ్ర సాధ్యమని పిలుపునిచ్చారు.

## సిపిఎం బెల్లంపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.





**బెల్లంపల్లి అక్టోబర్ 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా సిపిఎం బెల్లంపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను అడ్డుకుంటున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను శనివారం తిలక్ స్టేడియం ముందు రోడు మీద దగ్నం చేసారు. అనంతరం గుమస అశోక్ సిపిఎం ఏరియా కార్యదర్శి మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్లను బీజేపీ,మోడీ ప్రభుత్వం అడ్డుకావడంతోనే రిజర్వేషన్లకు చట్టబద్ధత కావడం లేదన్నారు.అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును,కేంద్ర ప్రభుత్వానికి పంపితే ఆరు నెలలైనా కేంద్రం స్పందించడం లేదని,రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ఆమోదించి గవర్నర్కు పంపిస్తే,దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు.కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని,బిసి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత బీజేపీ పార్టీ పైనే ఉన్నదని ఆయన అన్నారు.రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు,మూడు ఎమ్మెల్సీలు ఉన్నా బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి ప్రతినిధులు ప్రశ్నించి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా కమిటీ సభ్యులు అబ్బోజు రమణ,చల్లూరి దేవదాస్, దుర్గం సజీవన్,దాగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా అధ్యక్షుని అభిప్రాయ సేకరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్







**యాదగిరిగుట్ట అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై జరిగిన పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నూరు కాపు సత్రంలో నిర్వహించారు. ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఒడిశా రాష్ట్ర మాజీ మంత్రి, ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్ తో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలానికి చెందిన నాయకులతో ఏఐసీసీ పర్యవేక్షకులు ముఖాముఖి భేటీ జిల్లా అధ్యక్ష పదవిపై అభిప్రాయ సేకరణ నిర్వహిస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల అభిప్రాయానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఆ కోవలోనే ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, తాజా మాజీ ఎంపీపీ చిర శ్రీశైలం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంనందీశ్వరస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 18:** శ్రీశైలం దేవస్థానంలోత్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం,36 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర,అస్సాం, మహారాష్ట్ర, న్యూఢిల్లీనుండికూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగాలోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును %ఒఒఒ.ంతీఱఅఱఎaశ్రీశ్ఱoవఎaసఖ్ఖ్యఎ. శీతీస్త్ర% లేదా ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు

## జిల్లా కలెక్టర్ ని కలిసిన తాడిపత్రి చంద్రశేఖర్

అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు





**పుల్లల చెరువు అఖండ భూమి అక్టోబర్ 18 న్యూస్:** 1. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాలకు చెందిన సుమారు 1300 మంది నిర్వాసితుల పేర్లు అవార్డులో లేవని వారి వారి వివరాలు ఎంక్వయిరీ చేసి అవార్డులో నమోదు చేయాలని తెలియజేశారు. అంతేకాకుండా నిర్వాసితుల ఒక్కొక్కరి దగ్గర నుండి కూటమి నాయకులు 20 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు కలెక్టర్ కి వివరించారు..

2. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లకు తెలియకుండా నిధులు గోలమల్ చేస్తున్నారు అని అలాంటి పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలియజేశారు..

3. యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వంలో కోటి 80 లక్షలు రూపాయలతో రైతు బజార్ నిర్మించారు. వీధులలో అమ్ముకునే వారినీ రైతు బజార్లు అమ్ముకునేటట్లు చర్యలు తీసుకొని రైతు బజార్ నీ ఉపయోగించుకోవాలని వివరించారు..

4. మంగళగిరి ఎయిమ్ ఆసుపత్రి కి వారంలో ఒకరోజు ఆర్టీసి బస్సు ఏర్పాటు చేయాలని అలా కుదరని పక్షంలో ప్రస్తుతం వినుకొండ నుంచి వెళ్తున్న బస్సు ని యర్రగొండపాలెం నుండి వెళ్లేటట్లు ఏర్పాటు చేయాలని వివరించారు..

5. యర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్(ఎమ్మెల్యే) కి తెలియకుండా సభ్యుల్ని నియమించారు. అలా నియమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వివరించారు..

6. యర్రగొండపాలెం లోని తిరుమలగిరి కాలనీకి చెందిన చెంచు గిరిజనులకు గతంలో ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే ప్రస్తుత విఆర్ఓ అక్కడున్న వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వేరే వారికి అక్రమంగా ఆన్లైన్ చేసి కట్టడాలను కుల్చడానికి జెసిబిలను తీసుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ విఆర్ఓపై ఎంక్వయిరీ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, వెలుగొండ ప్రాజెక్టు చెందిన నిర్వాసితులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళ్లు మృతి తీరని లోటు

### వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి ( అఖండభూమి న్యూస్ అక్టోబర్ 18):** వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ తండ్రి దశాబ్దల కాలం నుండి మా కుటుంబానికి అత్యంత సన్నిహితుడు నా తండ్రి రాజకీయ ప్రస్థానంలో ప్రముఖ పాత్ర పోషించిన వాసిరెడ్డి దేవుళ్ళు మృతి తీరని లోటు అని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. రౌతులపూడి లో శనివారం ఉదయం వాసిరెడ్డి దేవుళ్ల పార్థిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. దేవుళ్ళు లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అయన తో మా కుటుంబానికి ఉన్న అనుబందాన్ని గుర్తు చేసుకొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేవుళ్ళు కుటుంబ సభ్యులను పరామర్శించారు గిరిబాబు మాట్లాడుతూ మా కుటుంబ రాజకీయ ప్రస్థానంలో రౌతులపూడిలో మా తండ్రి ముద్రగడ పద్మనాభం రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.రాజీకీయాల్లో సీనియర్ నాయకుడు అయినా దేవుళ్ళు మృతి చెందడం పార్టీకి తీరని లోటు అన్నారు

## శ్రీశైలం నరేంద్ర మోధీ జీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన శుభసందర్భంగా అభివాదము చేసిన శివోహం టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులు అంతిరెడ్డి అరవింద రెడ్డి



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్18:** శ్రీశైలంప్రధానమంత్రి నరేంద్ర మోది,శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మమల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన శుభ సందర్భంగా దేశం సుభిక్షంగా ఉండాలని దోర్నాల టు శ్రీశైలం టు వటర్లపల్లి రోడ్లు విస్తీర్ణం చేస్తారని మరియు అటవీ శాఖ చెక్పోస్ట్ టైం తగ్గింపునకుఅనుకు అవకాశం తీసుకుంటారని ఆయన శ్రీశైలం సందర్శించిన శుభ సందర్భంగా,ఇవే మా శుభాకాంక్షలు అంటూ ప్రధానమంత్రి మోడీకి అభివాదం తెలుపుతున్న అంతిరెడ్డి అరవింద రెడ్డి బనగానపల్లి బిజెపి కన్వీనర్ బి వి సుబ్బారెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ కి శ్రీశైలం వచ్చిన ప్రధాని మోదీ ఎదురెదురుగా తారాసపడి ఆనందదాయకంగా ఆయనకు అభివాదం తెలిపి ఆయనతో ముచ్చటించడం జరిగింది ఇదేవిధంగా దేశం సుభిక్షంగా ఉండే విధంగా శ్రీ నరేంద్ర మోధీజీ కోరుకుంటున్నారని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అని స్వామి అమ్మవార్ల కృప కటాక్షాలు నాకు ఉండే విధంగా చూడాలని శ్రీశైలం నేను వచ్చిన సందర్భంగా నాకు ఎంతో తృప్తిగా ఉంది అని శ్రీ నరేంద్ర మోధీ జీ శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ధిపరిచే విధంగా చేస్తాడని మాకు నమ్మకం కలిగిందని దేశంలో ఇలాంటి ప్రధాని గా వేరొకరున్న కష్టాలుగా ఉండేవని మోధీజీ అంటేనే దేశాన్ని అభివృద్ధిలో ముందస్తులో నడిపించేందుకుదేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండే విధంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు అని శివ హెూమ్ టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులుఅంతిరెడ్డి అరవింద్ రెడ్డి మరియు బనగానపల్లె బిజెపికన్వీనర్ బి వి సుబ్బారెడ్డి తెలిపారు

## త్రిపురాంతకం మండలంలోని పలువురు కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి.





**త్రిపురాంతకం అక్టోబర్ 18 అఖండ భూమి:** త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మాలపోలు శ్యామ్ వాళ్ళ తండ్రి మాలపోలు సుబ్బయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా గుంటూరు లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు తరువాత గణపవరం గ్రామంలోని మందా .పేరయ్య ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చంద్రశేఖర వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే గణపవరంగ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నూనె శరభ రెడ్డి ఇటీవల కళ్ళ ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాళ్ళ గృహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల కన్వీనర్ సింగారెడ్డి పోల్ రెడ్డి త్రిపురాంతకంజెడ్పిటిసి మాకం జాన్ పాల్ అలాగే ఎర్రగొండపాలెం జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ ఏకుల ముసలా రెడ్డి . జిల్లా కార్యదర్శి బాలకోటి రెడ్డి లేళ్లపల్లి మాజీ సర్పంచ్ మురారి .యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణారెడ్డి మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు సరళ అలాగే రంగబాబు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమం





**గుంతకల్అక్టోబర్ 18 అఖండ భూమి:** గుంతకల్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో శనివారం లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్డీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, డాక్టర్ సుజాత ,డాక్టర్ రామాంజనేయులు డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సజీవ్ స్వచ్ఛంద సంస్థలు రమేష్ , రాధా ఐ సి డి యస్ సిబ్బంది సూపర్వైజర్ పద్మావతి, మరియు జిల్లా మాస్ మీడియా విభాగం నుంచి జె సత్యనారాయణ ఎన్ వేణుగోపాల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశం నందు లింగ వివక్షత పై ప్రజల్లో విస్తృత స్థాయి లో అవగాహన కల్పించాలని, ఆశ మరియు స్వయం సహాయక సంఘాలు, పట్టణ, గ్రామీణ స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలకు లింగ వివక్షత పై అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. అదేవిధంగా గుంతకల్ రెవెన్యూ డివిజనల్ పరిధిలోని లో సెక్స్ రేషియో మండలాల్లో విస్తృతంగా అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి లింగ వివక్షత పై అవగాహన కల్పించాలని, ప్రతి గర్భవతిని ఆశ ఏ ఎన్ ఎం, డాక్టర్ పరీక్షించి ఆర్ సీ హెచ్ పోర్టల్ నందు తప్పక నమోదు చేయవలెనని తెలియజేయడం జరిగింది.

## చండూరు మున్సిపాలిటీలో బీసీ బందు సంపూర్ణ మద్దతు పలికిన చండూర్ నాయకులు

**(అఖండ భూమి)అక్టోబర్ 18చండూర్ న్యూస్:** బీసీ 42% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలనీ ఈ రోజు చండూర్ మున్సిపాలిటీ లో సంపూర్ణ బంద్ కు మద్దతు పలికిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు,కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుపాటి నరేష్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ నాయకులు జావీద్, %దీజీ% చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ అంజి, బిసి విద్యార్థి సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## స్వదేశీ ఆర్గానిక్ ఉత్పత్తులనే వినియోగించాలి

**(అఖండ భూమి)అక్టోబర్ 18చండూరు న్యూస్:** స్వదేశీ ఆర్గానిక్ ఉత్పత్తుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు చండూరు %SBI% బ్యాంకు ముందు కొత్త మార్కెట్లో ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలాంటి కెమికల్స్ వాడకుండా ఉత్పత్తి చేసిన ని ప్రజలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో %=జవీ% స్టోర్ యాజమాన్యం పాల్గొన్నారు...

## తెలంగాణ బందు లో పాల్గొన్న నల్లగొండ జిల్లా సగర సంఘం





**(అఖండ భూమి)అక్టోబర్ 18 చండూరు న్యూస్:** బీసీలకు 42%రిజర్వేషన్ కొరకై బిసి సంఘాల పిలుపుతో..తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆదేశాల మేరకు ఈ రోజు నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో చండూర్ పట్టణంలో తెలంగాణ బందు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్.. రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లేట్ల మారయ్య సాగర్.. జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సాగర్.. జిల్లా సగర సంఘం నాయకులు ఆలేటి జగన్ సాగర్.. పెండెం వెంకటేశ్ సాగర్.. కల్లేట్ల రాజు సాగర్.. నేర్లకంటి వెంకన్న సాగర్.. తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### జానపద కలలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య కొయ్యూరు అల్లూరి జిల్లా




**అక్టోబర్ 18(అఖండ భూమి)** రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టించి పనిచేయాలని రాష్ట్ర జానపద కలలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య జనసేనకార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కోరు కమిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఒంపూరు గంగులయ్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి వంటి స్థానాలకు పోటీపడుతున్న జనసేన పార్టీ అభ్యర్థులు ఎంపిక స్థానిక రాజకీయ సమీకరణాల గురించి నివేదిక దించాలని తెలిపారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండాలని కొయ్యూరు కోర్ కమిటీ నాయకులకు సూచించారు. ముఖ్యంగా ఈనెల 28 నుండి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం కూడా ప్రారంభమవుతుందని తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని స్తుతిని నివేదిక అందిస్తామని కార్యకర్తలు తెలియజేశారు. ముందుగా పాడేరు ఇన్చార్జి డాక్టర్ వంపూరు గంగులకు పుష్పగుచ్ఛం అందించి దుష్పాలులతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జబాబు మండల ప్రధాన కార్యదర్శి గూడపు శేషుబాబు మండల ఉపాధ్యక్షుడు పోట్టిక రాంప్రసాద్ వెలగల పాలెం పంచాయతీ అధ్యక్షుడు కుర్ర రాజబాబు ఎమ్మాపురం పంచాయతీ అధ్యక్షుడు తువ్వే సంజీవ్ బక్సూరి అధ్యక్షుడు పోరాదేముదు నడుం పాలెం అధ్యక్షుడు సుమ్మర్ల రమణమూర్తి జనసైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఏజెన్సీ చట్టాలపై అధికారి దురహంకారం!

### ఆదివాసి చట్టాలను కాపాడలేని ఎమ్మెల్యేలు ఎందుకు?



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్)** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో అమలవుతున్న 1/70 చట్టం (ఏజెన్సీ భూసంబంధ చట్టం)ను తుంగలో తొక్కుతూ అధికారులు వ్యవహరిస్తున్నారని, చట్టాల అమలులో తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మండిపడ్డారు. శనివారం గంగవరం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కులను రక్షించేందుకు స్పష్టమైన చట్టాలు రూపొందించింది. కానీ అధికారులు అవే చట్టాలను పక్కనబెట్టి, నాన్ ట్రైబల్స్‌ను ప్రోత్సహిస్తూ ఆదివాసి హక్కులను హరిస్తున్నారు” అని తీవ్రంగా విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోకి నాన్ ట్రైబల్స్ విచ్చలవిడిగా వలసలు వచ్చి, మండల కేంద్రాలను వ్యాపార సముదాయాలుగా మార్చేశారని, ఈ పరిస్థితికి పాలక యంత్రాంగమే బాధ్యమని ఆయన ఆరోపించారు. “న్యాయస్థానాలు అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించినా, అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకుంటూ వదిలేస్తున్నారు. స్థానిక పంచాయతీ నుండి జిల్లా స్థాయి వరకు చేసిన ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు. చట్టాల్ని అమలు చేయాల్సినవారే చట్టాలను ఉల్లంఘిస్తున్నారు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి ఎమ్మెల్యేలు ఉన్నది ఎవరి కోసం?” కుంజా శ్రీను మాట్లాడుతూ, “ఆదివాసి రిజర్వేషన్ వల్లే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కుర్చీలు అధిరోహించారు. కానీ, ఆ చట్టాల రక్షణకు మాత్రం ఒక్కరు కూడా ముందుకు రావడం లేదు. రిజర్వేషన్ లేకపోతే ఏ పార్టీ కూడా ఆదివాసులకు సీటు ఇవ్వదు అన్న సత్యాన్ని గుర్తించాలి,” అని హెచ్చరించారు. “175 మంది ఎమ్మెల్యేలలో 168 మంది నాన్ ట్రైబల్స్ హక్కుల కోసం మాట్లాడుతున్నారు. కానీ, ఆదివాసి రిజర్వేషన్‌తో గెలిచిన ఎమ్మెల్యేలు ఆదివాసుల హక్కుల గురించి ఒక మాట కూడా మాట్లాడడం లేదు. తమ ప్రజల పట్ల బాధ్యత మర్చిపోయి నాన్ ట్రైబల్స్ వాదనలో మునిగిపోవడం సిగ్గుచేటు” అని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆదివాసి ప్రాంతాల్లో పర్యటిస్తే విద్య, ఆరోగ్యం, రోడ్లు, మౌలిక వసతులు లేని దయనీయ పరిస్థితి ప్రత్యక్షమవుతుందని ఆయన పేర్కొన్నారు. “ఆదివాసి ఎమ్మెల్యేలు ఇప్పుడు మెలిగి, ఆదివాసుల హక్కుల కోసం, చట్టాల అమలుకు కృషి చేయాలి. లేదంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు” అని హెచ్చరించారు. ఆదివాసి సంక్షేమ పరిరక్షణ యాత్రలు కొనసాగుతాయి రంపచోడవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం పర్యటనలు కొనసాగుతున్నాయని, ఈ పర్యటనల్లో ఆదివాసుల అసలు సమస్యలు, అర్ధనాథాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కుంజా శ్రీను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, నాయకులు పీటా ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, కలుముల ప్రసాద్, చోడి ఏడుకొండల దొర, వేట్ల హనుమంత రెడ్డి, పరద సత్యనారాయణ, కాలుముల జోగి రాజు, కారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీలు ప్రోత్సాహకాలతో నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి : మాజీ మంత్రి ప్రత్తిపాటి.

### ఉత్తమ పనితీరు.. నైపుణ్యంతో నేత కార్మికులు.. చిలకలూరిపేట చేనేతకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి. ఒక్కొక్కరికీ రూ.60వేల చొప్పున 37మంది చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి, కూటమి నేతలు





**చిలకలూరిపేట అక్టోబర్ 18( అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్నికూటమినాయకులతో కలిసి కార్మికులకు అందచేసిన ప్రత్తిపాటి..అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని హరితమయం చేద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం. : మాజీ మంత్రి ప్రత్తిపాటి.



### మొక్కల పెంపకంతో పాటు వాటి సంరక్షణను ప్రజలు బాధ్యతగా భావించాలి. నా ఇల్లు నా చెట్టు నినాదంతో స్వచ్ఛ మరియు పచ్చని చిలకలూరిపేట సాధనలో ప్రజలు భాగం కావాలి. పట్టణంలో పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్రలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రత్తిపాటి. మీ చదువుకు అవసరమైనవి ఎవరు ఇస్తున్నారన్న ప్రత్తిపాటి ప్రశ్నకు.. చంద్రబాబు సార్, లోకేశ్ సార్ అని అరిచిచెప్పిన విద్యార్థులు.






**చిలకలూరిపేట అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిలకలూరిపేట పట్టణ వ్యాప్తంగా మొక్కల పెంపకం చేపట్టి. భావితరాలకు కాలుష్యరహితమైన మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. శనివారం ఆయన పట్టణంలో మున్సిపల్, పంచాయతీ విభాగాలు నిర్వహించిన స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లోని రోడ్లు, డ్రైనేజ్ లను పరిశీలించారు. అనంతరం వందరీవురంలోని బి.ఆర్.ఐ.జీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రత్తిపాటి, తర్వాత వారితో పిచ్చాపాటీగా మాట్లాడారు. మీరు చదువుకోవడానికి అవసరమైనవి ఎవరు ఇస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించగా.. చంద్రబాబు సార్, లోకేశ్ సార్ అని అరిచిచెప్పిన విద్యార్థులు ఉపాధ్యాయుల పనితీరు.. విద్యాబోధన... మధ్యాహ్నభోజనం.. పాఠశాలలోని మౌలిక వసతులపై వారి నుంచి వివరాలు సేకరించిన ప్రత్తిపాటి.. మీకు యూనిఫామ్.. పుస్తకాలు.. తల్లికి వందనం ఎవరు అందించారని వారిని ప్రశ్నించగా, ‘చంద్రబాబు సార్.. లోకేశ్ సార్’ అని విద్యార్థులంతా పెద్దగా అరిచి మరీ చెప్పారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటోందని ఎమ్మెల్యే అడగ్గా.. బాగానే ఉంటోందని, చాలా రుచిగా చేస్తున్నారని, అంతకు ముందు కడుపునిండా ఒక్కసారి కూడా తినలేదని వారు చెప్పారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం పాఠశాలల్లో అన్నిసౌకర్యాలు బాగుంటాయని, మంచి టీచర్లు వస్తారని, మీరందరూ కూడా బాగా చదివి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విద్యార్థులకు సూచించారు. ప్రజలు మొక్కలు నాటడంతో పాటు.. వాటి సంరక్షణ కూడా చూడాలి.. స్వచ్ఛాంధ్ర %స్వర్ణాంధ్ర లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా అన్నిశాఖల విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రాన్ని చెత్త రహితంగా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, తమ ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందనే సత్యాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి వారం ఒక్కో థీమ్ తో స్థానిక మున్సిపల్ యంత్రాంగం స్వచ్ఛ చిలకలూరిపేట నిర్వహిస్తోందని, దానిలో భాగంగా నేడు పట్టణంలోని రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లముందు విధిగా చెట్లు పెంచాలని, నీడతో పాటు, పూలు.. పండ్ల నిచ్చే మొక్కల పెంపకం వల్ల ప్రజలకు కూడా లబ్ది కలుగుతుందన్నారు. పట్టణంలోని ఖాళీ ప్రదేశాలు, కాలువగట్లు, శ్మశానాల్లో విరివిగా మొక్కల పెంచాలని ఎమ్మెల్యే అధికారుల్ని ఆదేశించారు. ప్రజలు ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తామే తీసుకోవాలని, నా ఇల్లు.. నా చెట్టు అనే ఆలోచనతో పట్టణాన్ని హరితమయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, సీఐ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర,అక్టోబర్ మాసం థీమ్ - క్లీన్ ఎయిర్.





**ఆలమూరు, అక్టోబర్ 18( అఖండ భూమి న్యూస్):** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర. సైకిల్ వాడుదాం - వాయు కాలుష్యాన్ని నివారిద్దాం,చెట్లు పెంచుదాం, కాలుష్యాన్ని అరికడదాం,పునరుత్పాద ఇంధన వనరులను వినియోగిద్దాం - మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం,గాలి నాణ్యతను పెంచుదాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందాం, స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట మరియు విరివిగా మొక్కలు నాటడం అన్న నినాదాలతో మండల కేంద్రం ఆలమూరులో ఎండిఓ ఏ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో రాజు మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణకు సౌర విద్యుత్ దోహదప డుతుందని, ఇందుకోసం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్లు అమలుచేస్తే నెలవారీ విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయని, అదనపు విద్యుత్ ను గ్రిడు విక్రయించవచ్చని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండున్నర దశాబ్దాల పాటు పనిచేసే సోలార్ యూనిట్ల నిర్వహణలో తక్కువ ఖర్చులు అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిచేత ఎంపీడీవో రాజు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# పిపిపి విధానాన్ని వెంటనే ఉప సంహరించాలి

రచ్చబండలో మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్

కూటమిని నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన





**రాజమహేంద్రవరం: అఖండ భూమి:** పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులను డాక్టర్లుగా తయారు చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడానికి వీల్లేదని మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ డిమాండ్ చేసారు. పిపిపి విధానాన్ని ఉప సంహరించుకునే వరకు కూటమి ప్రభుత్వంపై ప్రజల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందని ఆయన వెల్లడిరచారు. స్థానిక భారత బొమ్మల వద్ద 28, 29, 30 డివిజన్లకు సంబంధించిన రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి వైసిపి అధినేత జగన్ ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్, మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఇతర నాయకులు హాజరయ్యారు. మార్గాని మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్ ఇచ్చిన హామీలను చూసి ఓట్లేసి మోసపోయామని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పుడు సేకరించిన సంతకాలను గవర్నర్‌కు పంపి పిపిపి విధానాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం చేస్తామన్నారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. అమ్మఒడి, రైతు భరోసా, పింఛన్ల కోసం ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తల్లికి వందనం కింద చంద్రబాబు ప్రభుత్వం బకాయి పడిన 36 వేలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయాయని ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వారికి ఈ మూడేళ్లు అండగా నిలబడి పోరాటం చేస్తామని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నగరంలోని 28, 29, 30 డివిజన్లకు కార్పొరేటర్ అభ్యర్థులుగా బిల్డర్ చిన్నా, సేపేని మునీశ్వరరావు, కాటం రజనీకాంత్ పేర్లను ప్రకటించారు. వారు ప్రజల సమస్యలపై పోరాడుతూ అండగా నిలబడతారన్నారు. రౌతు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు డబ్బున్నవాళ్లకు దోచి పెడుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద వర్గాలకు విద్య, వైద్యం, పింఛన్లు అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన బాటలో నడుస్తూ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తెస్తే చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. వైసిపి నాయకులు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, గుర్రం గౌతమ్, పోలు విజయలక్ష్మి, దాసి వెంకట రావు, సంకిస భవానీప్రియ, కానుబోయిన సాగర్,తిరగటి దుర్గ, గణేష్, మార్గాని సురేష్, అనంతలక్ష్మి, కృష్ణవేని, అనురాధ రేగుళ్ల నాని, రోకం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టార్జితంతో ఎదిగిన మజ్జి రాంబాబుని బద్నామ్ చేస్తారా

తూర్పు కాపు సంఘీయులను టార్గెట్ చేయడం దారుణం

ఏఐ తో చేసిన వాయిస్ తో రాద్ధాంతం

మా సంఘీయులంటే భరత్ కి ఎందుకింత కక్ష

ఆర్ధికంగా బలంగా లేకపోవచ్చు సంఖ్యాపరంగా శక్తివంతులం

నిలదీసిన అన్నపూర్ణమ్మ పేట తూర్పు కాపు

సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్




**రాజమహేంద్రవరంబీ అఖండ భూమి:** కష్టార్జితంతో ఎదిగిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబుని మాజీ ఎంపీ భరత్ పనిగట్టుకుని బద్నాం చేయడం దారుణమని అన్నపూర్ణమ్మ పేట తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్ అన్నారు. ఏఐతో చేసిన వాయిస్ తో రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ రాజమండ్రి సిటీ, రూరల్ లో మొత్తం 60వేలమంది తూర్పు కాపు సంఘీయాలున్నారని, ఆర్థికంగా తాము బలంగా లేకపోయినా సంఖ్యాపరంగా బలంగా ఉన్నామని అన్నారు. అందరితో తమ సంఘీయులు సఖ్యతగానే ఉంటున్నారని అయితే తమ సంఘీయులను భరత్ టార్గెట్ చేయడం దారుణమన్నారు. తూర్పు కాపు సంఘ నగర కార్యదర్శిగా పనిచేస్తున్న మజ్జి రాంబాబు ఇటీవల రుంకాని వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా అధ్యక్ష బాధ్యతలు కూడా రాంబాబు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన రౌతు సూర్యప్రకాశరావుని కూడా భరత్ అధికారంలో ఉండగా ఎలా నలిపేశారో తాము ఇంకా మర్చిపోలేదన్నారు. మళ్ళీ ఇప్పుడు రాంబాబు విషయంలో అలాగే వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిజానికి అప్పుడే ప్రెస్ మీట్ పెడదామని అనుకున్నామన్నారు. తూర్పు సంఘీయులంటే భరత్ కి ఎందుకంత కక్షఅని పరమేష్ ప్రశ్నించారు. కూరగాయల మార్కెట్ తరలింపు కోసం మజ్జి రాంబాబు ఎన్నోసార్లు వైసిపి అధికారంలో ఉండగా కల్పిన విషయం మరిచారా అని భరత్ ని పరమేష్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హయాంలో కూరగాయల మార్కెట్ తరలింపునకు నోచుకుందన్నారు. పాతికేళ్ల క్రితం తమ సంఘీయుడైన ఇయ్యపు కూర్మరావుని నగర టీడీపీ అధ్యక్షునిగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి నియమించారని పరమేష్ గుర్తుచేసారు. మళ్ళీ ఇన్నాళ్లకు నగర టిడిపి అధ్యక్షునిగా తమ సంఘీయుడు మజ్జి రాంబాబు నియమితులయ్యారని పేర్కొన్నారు. రాజకీయంగా బద్నామ్ చేయాలని భరత్ ప్రయత్నాలు చేయడం తగదన్నారు. నగర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. చింతా జోగినాయుడు మాట్లాడుతూ ఫోన్ కాల్ వాయిస్ కి మజ్జి రాంబాబు వాయిస్ కి ఏమాత్రం సంబంధం లేదని కావాలనే బద్నామ్ చేస్తున్నారని అన్నారు. కుట్రలు చేసేముందు తాము సంఖ్యాపరంగా బలంగా ఉన్నామన్న విషయం గుర్తించాలన్నారు. మీడియా సమావేశంలో తూర్పు కాపు సంఘీయులు అగురు ధన్ రాజు, చింతా జోగినాయుడు, మీసాల నాగమణి, శనపతి సత్తిబాబు, కె వెంకటేష్, మారి శ్రీనివాస్, బాలకృష్ణ, చిన్న, కృష్ణ, సందక లక్ష్మణరావు, త్రినాథ్, మురళీకృష్ణ, అప్పారావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల ఉద్యమంపై పోలీసులు ఉక్కుపాదం

తీవ్రంగా కండిస్తున్న సిపిఎం.


అఖండ భూమి

మత్స్య కారుల ఉద్యమంపై

తీవ్రంగా కండిస్తున్న సిపిఎం.

**దేవరాపల్లి, అఖండ భూమి న్యూస్:** అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, నక్కపల్లి మండలం,రాజయ్య పేటలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న పోరాటం పై (పోలీసులు) ప్రభుత్వం ఉక్కు పాదంతో అనిచి వేసి మత్స్య కారులను ప్రభుత్వ భయ భ్రాంతులకు గురి చేసుందని దీన్ని మత్స్యకారులు ఐక్యంగా అడ్డుకుని తీరుతారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు, శుక్రవారం అయన ఓ ప్రకటన విడుదల చేసారు.రాజయ్య పేటలో ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దని నెలలు తర బడి మత్స్య కారులు అందోన చేస్తుంటే వారి మనో భావాలను పరిగణం లోకి తీసు కోకుండా ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం మత్స్యకారులు ఉద్యమంపై ఉక్కు పాదం మోపాలని చూస్తుందని దీనికి తగిన మూల్యం చేల్లించు కోక తప్పదని హెచ్చ రించారు వందలాది మంది పోలీసులు బందో బస్తుకోసం నక్కపల్లిపల్లి మండలం,రాజయ్య పేట చేరుకున్నారన్నాని తెలిపారు.సివిల్ పోలీసులతో పాటు,ఆర్మ్ రిజర్వ్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులను మోహరించి భయ పెట్టడం కోసం గ్రామంలో కవాతు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటికో పోలీసు,వీధికో పికెట్ అన్నట్లుగా రాజయ్య పేటలో ఉందన్నారు ప్రస్తుతం రాజయ్య పేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు హింసాత్మక ఘటనలు జరగ కుండా ముందుస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులను భారీగా మోహరించామని చేబుతున్నారని ఇందులో వాస్తవం లేదన్నారు,సాంతి యుతంగా అందోన చేస్తున్న మత్స్యకారులను పోలీసులే రెచ్చ గోడుతున్నారని తెలిపారు రాజయ్యపేట గ్రామాన్ని పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధ మన్నారు, గ్రామానికి వెళ్లే అన్ని మార్గాల్లో పోలీస్ చెకో పోస్టులు ఏర్పాటు చేసి అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని అన్నారు ఉపమాక రోడ్డు ఆర్చి వద్ద,ఉపమాకలో, బుచ్చిరాజు పేట, బోయపాడు, దొండ వాక, సిహెచ్ఎల్ పురం కూడళ్లలో పోలీసులు పికెట్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారని, బల్క్ డ్రగ్ పార్క్ పనులు జరిగే ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఆటోలను ఆయా కూడళ్ల లో అడ్డుకుని ఆటోలు రాక పోకలు సాగించే వారు ఎవరు, ఎక్కడ నుంచి వస్తున్నారు. ఎక్కడకు వెళు న్నారనే వివరాలను తెలుసుకుంటు న్నారని తెలిపారు.యూనిఫాంలో ఉన్నవారితోనే కాకుండా మఫ్టీలో కూడ కొంతమంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారని తెలిపారు.ఇప్పటికే మత్స్యకారులపోరాటానికి మద్దతు తెలిపిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి యం అప్పల రాజును పది రోజులు నుండి గ్రుహా నిర్బంధంలో ఉంచారని ఇది అత్యంత హెయమైన చర్య అని పేర్కొన్నారు బల్క్ డ్రగ్ ఉద్యమంతో మత్స్యకారుల జీవనోపాధి పోకుండా కాపాడుకోవాలని చూస్తుంటే ప్రభుత్వం ఇటువంటి ఘాతు కానికి పూను కుంటుందని తెలిపారు. మత్స్యకారులు మాత్ర తాడో పేడో తేల్చు కుంటామని, ప్రాణాలు పోయినా బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమం ఆపే ప్రసక్తి లేదని మత్స్యకారులు పట్టుదలగా ఉన్నారని తెలిపారు. ఆందోళనకు టీడీపీ నాయకులు దూరంగా ఉండి రాజకీయమే!లక్ష్యంగా వ్యహరిస్తున్నారని తెలిపారు రాజయ్యపేటలో మత్స్యకారులు చేస్తున్న ఉద్యమం రాజకీయ రంగు పులుమి మత్స్యకారులు ఉద్యమాన్ని నీరుగార్చాలని అది కారపార్టి ప్రయత్నాలు పలించ లెదెన్నారు, గంగ పుత్రులులంతా గ్రామం కోసం,వారిప్రాణాల కోసం పోరాటం చేస్తుంటే రాజకీయ కారణాలతో టీడీపీ నాయకులు ముఖం చాటే యడం అత్యంత దుర్మార్గమన్నారు బల్క్ డ్రగ్ పార్క్ తో మత్స్యకారులు జీవనోపాధి స్థానిక ప్రజలు ఆరోగ్యం పర్యా వరణానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు,పార్క్ నిర్మాణం వల్ల సముద్రంలో కాలుష్యం పెరిగి మత్స్య సంపద నాశనం అయ్యి వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మత్స్య కారులను ఉసురు పెట్టిన ఏ ప్రభుత్వాని పుట్ట గతులు ఉండవని తెలిపారు వెంటనే రాజయ్యపేట నుండి పోలీసులను వెనుకకు రప్పించి బల్క్ డ్రగ్ పార్క్ ను రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# పెరిగిన బంగారం, వెండి కొనుగోళ్లు..
# ధరలు భారీగా ఉన్నా డిమాండ్ పెరుగుతుందన్న నిపుణులు..!

ధనత్రయోదశి సందర్భంగా బంగారం, వెండి కొనుగోళ్లు పెరిగాయి. ప్రస్తుతం పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గతేడాదితో పోలిస్తే డిమాండ్ 15శాతం తగ్గే అవకాశం ఉన్నది. హిందూ క్యాలెండర్‌లో ధంతేరాస్‌కు ప్రత్యేకత ఉన్నది. ఈ రోజున చాలా మంది బంగారం కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు తులానికి రూ.1,34,800కి చేరింది. గతేడాది అక్టోబర్ 29న వచ్చిన ధనత్రయోదశి రోజున బంగారం తులం రూ.81,400 ధర పలికింది. ప్రస్తుతం వెండి ధర కిలోకు రూ.1.77లక్షలుగా ఉంది. పండుగల సమయంలో షాపింగ్‌కు సిద్ధంగా ఉన్నట్లు ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ రాజేష్ రోక్డే పేర్కొన్నారు. విలువ పరంగా బంగారం అమ్మకాలు వార్షికంగా 40 నుంచి 45 శాతం పెరుగుతాయని జీజేసీ అంచనా వేస్తుందని ఆయన పేర్కొన్నారు. సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సువంకర్ సేన్ మాట్లాడుతూ.. బంగారం, వెండి ధరలు భారీగా ఉండడంతో అమ్మకాలను 12శాతం నుంచి 15శాతం వరకు ప్రభావితం చేస్తాయని.. విలువపరంగా 20-25శాతం పెరుగుదల ఉంటుందన్నారు. కొందరు వినియోగదారులు అధిక ధరల సమయంలోనూ బంగారం ధరలు కొనుగోలు చేస్తున్న.. చాలామంది వెండి వైపు.. ముఖ్యంగా బులియన్ వైపు దృష్టి సారిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ధన్‌తేరాస్‌పై బంగారు ఆభరణాల అమ్మకాలు పరిమాణం పరంగా 10 శాతం తగ్గుతాయని జీఏజీ మాజీ అధ్యక్షుడు సన్యామ్ మెహ్రా తెలిపారు. ఆభరణాల దిగుమతులపై నిషేధం కారణంగా గత నెల నుంచి వెండి ధరల పెరుగుదలకు దారితీసిందని చెప్పారు. 2025 నాటికి బంగారం ధరలు అనేక రికార్డు స్థాయిలో గరిష్టాలను చేరినప్పటికీ.. సెప్టెంబర్ చివరి నాటికి రూపాయి విలువలో దాదాపు 51.2 శాతం వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ వినియోగదారుల సెంటిమెంట్, డిమాండ్ సానుకూలంగానే ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా రీజినల్ సీఈవో సచిన్ జైన్ తెలిపారు. సెప్టెంబర్‌లో భారత్‌లో 902 మిలియన్ డాలర్ల గోల్డ్ ఈటీఎఫ్‌లు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆగస్టులో మొత్తం బంగారం దిగుమతులు తొమ్మిది నెలల గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. దీపావళి సందర్భంగా, వివాహాల సీజన్ నేపథ్యంలో ఈ ఏడాది చివరి వరకు బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. ఇటీవల రిటైలర్లు నిల్వల విషయంలో జాగ్రత్తగా ఉన్నారని.. వివాహ సంబంధిత డిమాండ్ కొనుగోళ్లను మరింత వేగవంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. బంగారం అమ్మకాలకు ఉత్సాహభరితమైన పండుగ సీజన్‌ను సూచిస్తుందని.. అధిక క్యారెట్ బంగారు ఆభరణాల నుంచి డిజిటల్ బంగారం, నాణేలు, ఈటీఎఫ్‌ల



వంటి పెట్టుబడి ఉత్పత్తుల వరకు, వివిధ రకాల బంగారు ఉత్పత్తులలో కొనుగోళ్లు బలంగా ఉంటాయని భావిస్తున్నారు. బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ.. వినియోగదారుల తేలికైన ఆభరణాల వైపు మళ్లుతున్నారని కామా జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ కాలిన్ షా తెలిపారు. పండుగ సీజన్‌లో 9 నుంచి 18 క్యారెట్ల విభాగంలో ఆభరణాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని షా చెప్పారు. మొత్తం అమ్మకాలలో 18-20 శాతం పెరుగుదల ఉంటుందని ఆశిస్తున్నట్లు వివరించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన నేతలు



**ఆలేరు అక్టోబర్ 18 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ముదిరాజ్ సామాజిక వర్గం కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుకుల హరినాథ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుంచం ఆంజనేయులు, ఉపాధ్యక్షులు యాట రాము, బరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాట సతీష్, కోశాధికారి పొన్నం శంకర్, కార్యనిర్వాహక సభ్యులు పూల శ్రావణ్, ఏదుల రాజు, భీమేష్, కరుణాకర్, సభ్యులు నీలం నరేష్, అంకర్ల యాదగిరి, పొన్నం బాలయ్య, సలహాదారులు పూల నాగయ్య, మధు, ముదిరాజ్ సామాజిక వర్గం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 26న సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ







**బెల్లంపల్లి అక్టోబర్ 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ క్రీడా మైదానంలో ఈ నెల 26న ఉదయం 7.00 గంటల నుండి నిర్వహించనున్న మెగా జాబ్ మేళం 2025,కోసం ఏఎంసీ క్రీడా మైదానాన్ని,పరిశీలించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ...గడ్డం వినోద్ శాసనసభ్యులు బెల్లంపల్లి అలాగే సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ఆదేశాల మేరకు,ఈ నెల 26న ఉదయం 7.00 గంటలకు బెల్లంపల్లిలోని ఏ.ఎం.సీ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ,నోబల్ ఎంపవరమెంట్,వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళాం 2025 ను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు.ఈ జాబ్ మేళాకు, మందమర్రి,బెల్లంపల్లి,పరిసర ప్రాంతాలలోని సుమారు 7,000 మంది నిరుద్యోగ యువత రానున్నట్టు వారు సూచన ప్రాయంగా తెలియచేశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి శనివారం ఏ.ఎం.సి మైదానాన్ని వారు పరిశీలించారు.ఈ జాబ్ మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా,తగు జాగ్రత్తలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఎఫ్ అండ్ ఏ ఆర్. వి.ఎస్.ఆర్.కె ప్రసాద్,వి.టి.సి మేనేజర్ శంకర్,డీ.జీ.ఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్,సివిల్ ఎస్.ఈ.రాము,ఏరియా సర్వే ఆఫీసర్ బి.దేశాయ్ తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో గొర్రెల కాపరి మృతి..

వైద్యుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**వెల్దుర్తి, అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి పట్టణంలో గుండెపోటుతో ఓ గొర్రెల కాపరి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా అందిన వివరాల ప్రకారం, 15వ వార్డుకు చెందిన కళ్లెం పడగలన్న (65) శనివారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఛాతిలో నొప్పి ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆ వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే ప్రథమ చికిత్స చేసి పంపించినట్లు సమాచారం. ఉదయం వైద్యులు వస్తారని అప్పటికి తిరిగి రావాలని సూచించడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఇంటికి తీసుకువెళ్లారు. అయితే నొప్పి మరింతగా పెరగడంతో ఉదయం మరోసారి ప్రైవేట్ క్లినిక్‌కి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యులు కూడా "ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లండి" అని సూచించడంతో మళ్లీ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆయన చెన్ను కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు విధుల్లో లేకపోవడమే మృతికి కారణమని ఆరోపిస్తూ ఆస్పత్రి నిర్వహణపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ హాస్పిటల్‌లో రాత్రివేళల్లో వైద్యులు లేకపోవడంపై పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ టపాసుల నిల్వ, విక్రయాలకు కఠిన చర్యలు



ఎస్సై అశోక్ హెచ్చరిక

**వెల్దుర్తి, 18 అక్టోబర్ (అఖండ భూమి న్యూస్) :** దీపావళి పండుగ సమయంలో అనుమతులు లేకుండా టపాసులు నిల్వ చేసి, తయారుచేసి లేదా విక్రయిస్తే ప్రేలుడు పదార్థాల (%జుఇజూశ్రీశింఅజవ ాబఎర్ఖుఅషెవం%) నిబంధనలు మరియు ఐపీసీ సెక్షన్ల ప్రకారం దర్యాప్తు చేసి హత్యాత్మక చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ వైస్ కానిస్టేబుల్ యస్. ఐ అశోక్ శనివారం వెల్లడించారు. అనధికారికంగా టపాసులు నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలు నేరశాస్త్ర పరమైనవని, ప్రజల భద్రతను హానిచేసే ప్రమాదకరమైనట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టపాసుల విక్రయ కేంద్రాల్లో క్రింది చర్యలు తీసుకోవాలని పోలీసులు వినతి చేశారు: ప్రభుత్వ విధించిన లైసెన్సులు కలిగినదే దుకాణదారులు మాత్రమే బాణసంచాలు (టపాసులు) విక్రయించాలి. కేటాయించిన స్థానాలలోనే ప్రత్యేక షాపులు ఏర్పాటు చేయవలెనుబీ అనధికారిక స్థలాల్లో వ్యాపారానికి అనుమతి లేదు. విక్రయ కేంద్రాల్లో నీరు, ఇసుక మరియు ఇతర మౌలిక అగ్నిమాపక సామగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలి. టపాసుల విక్రయం జరిగితే, చట్టం ప్రకారం చర్యలు తప్పవు. పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ దీపావళి సజావుగా, సురక్షితంగా జరగేలా చూడబడుతుంది" అని అన్నారు. ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు, ప్రమాదాస్పద పరిస్థితులు లేదా అక్రమ టపాసుల విక్రయాల గురించి సమాచారం అందించిన వారికి సమాచారదాత వివరాలను గోప్యంగా నిర్వహిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు. యం.ఐతో సంభందించి సమాచారం అందించడానికి రూ. 9121101118 (ఎస్సై నెంబర్)కు వెంటనే కాల్ చేసేలా సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 లేదా 100 నంబర్లకు లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కి సమాచారాన్ని పంపమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా మండల ప్రజల్లో ఆనందాన్ని పెంచే విధంగా, కానీ ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తగా సంబరాలు నిర్వహించాలని వెల్దుర్తి పోలీస్ ధికారి కోరారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559